Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 229 విశాఖపట్నం, 26 జూన్ 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## జులైలో రష్యా పర్యటనకు మోదీ



మాస్కో: ప్రధాని నరేంద్రమోదీ జులైలో రష్యాలో పర్యటించనున్నారని సమాచారం. భారత్-రష్యా మధ్య వార్షిక చర్చల నిమిత్తం ఈ పర్యటన జరగనుంది. అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ వర్గాలను ఉటంకిస్తూ రష్యా అధికారిక మీడియా సంస్థ వెల్లడించింది. మోదీ పర్యటన విషయంలో రష్యా నుంచి బహిరంగ ఆహ్వానం ఉందని, పుతిన్‌తో ఆయన సమావేశం ఉంటుందని మార్చి నెలలో క్రెమ్లిన్ వెల్లడించింది.

ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య నేపథ్యంలో భారత్ స్వతంత్ర వైఖరి ప్రదర్శిస్తోంది. అమెరికా, ఐరోపా సమాఖ్య ఆంక్షలు ఉన్నప్పటికీ.. మనం మాత్రం రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. భౌగోళిక, రాజకీయ పరిస్థితుల సంగతి ఎలా ఉన్నా.. మాస్కో-దిల్లీ మధ్య సంప్రదాయ స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని గతంలోనే పుతిన్ స్పష్టంచేశారు. ఉక్రెయిన్ పరిణామాలపై తాను మోదీతో మాట్లాడానని చెప్పారు. ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం దిశగా భారత ప్రధాని తనవంతు ప్రయత్నాలు చేస్తారని తనకు తెలుసన్నారు. అలాగే తన స్నేహితుడు మోదీని కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, ఆయన రష్యా వస్తే.. వర్తమాన అంశాలు, రెండు దేశాల సంబంధాల బలోపేతం గురించి మాట్లాడుకునే అవకాశం ఉంటుందన్నారు.

(మిగతా 2లో)

## మళ్లీ జన్మ ఉంటే కుప్పం ముద్దుబిడ్డగానే పుడతా: చంద్రబాబు



కుప్పం: మళ్లీ జన్మ అనేది ఉంటే కుప్పం ముద్దుబిడ్డగానే పుడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఆయన స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడారు. "నేను ఇక్కడకు వచ్చినా.. రాకున్నా నన్ను ఆదరించారు. ఇప్పటి వరకు నన్ను 8 సార్లు గెలిపించారు. కుప్పం ప్రజలందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. కుప్పం వ్యవహారాలు చూస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్, మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, మండల పార్టీ నేతలకు అభినందనలు. మొన్నటి ఎన్నికల్లో వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించారు. ఈ ఎన్నిక ద్వారా రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తిరగరాయబోతున్నాం.

అహంకారంతో విర్రవీగితే.. ప్రజాస్వామ్యంలో వైకాపాకు పట్టిన గతే పడుతుందని ప్రజలు నిరూపించారు. నా రాజకీయాలకు కుప్పం నియోజకవర్గం ప్రయోగశాల. వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే కుప్పంను ఎంచుకున్నా. చిత్తూరు జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. వచ్చే ఐదేళ్లలో కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటా. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రయత్నిస్తా. మొన్నటి ఎన్నికల్లో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశాం.

(మిగతా 2లో)

## ఆంధ్రప్రదేశ్ టెట్ 2024 ఫలితాలు విడుదల



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీ టెట్)-2024 పరీక్షల ఫలితాలు మంగళవారం మధ్యాహ్నం విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెట్ పరీక్షలో 58.4 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మొత్తం 1,37,904 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారని వెల్లడించారు. టెట్ లో అర్హత సాధించని వారికి మళ్లీ టెట్ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తామని ఆయన అన్నారు. వీరితోపాటు డీఎడ్, బీఎడ్ పూర్తి చేసిన వారికి కూడా త్వరలో టెట్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్, ల్యాంగ్వేజ్ పండిట్ టెట్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. టెట్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు సంబంధించి రెస్పాన్స్ షీట్లను ఏపీ విద్యా శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన సంగతి తెలిసిందే. అభ్యర్థనలను స్వీకరించిన అనంతరం ఫైనల్ కీలను సిద్ధం చేసి, తుది ఫలితాలను వెల్లడించింది.

టెట్ పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ యూజర్

(మిగతా 2లో)

## గంజాయికి బానిసైన యువత




**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గంజాయి మత్తుపదార్థాలకు బానిసలుగా మారి యువత పెడ దారులు పడుతుందని క్రైం డీసీపి యం వెంకటరత్నం తెలిపారు ముద్దాయిలు ఒకరు మాధవ ధార కు చెందిన సుంకర జగదీష్ రెండవ వ్యక్తి కంచరపాలెంకు చెందిన చిక్కల భరత్ అని తెలిపారు మరో ఇద్దరు మైనర్లు అని తెలిపారు నలుగురు ద్విచక్ర వాహన చోరీ దారులను వలపన్ని గాజువాక షీలా నగర్ ప్రాంతంలో పట్టుకున్నట్లు డీసీపి తెలిపారు ద్విచక్ర వాహన

(మిగతా 2లో)

## బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బ్రాహ్మణ సమస్యల పరిష్కారానికై సంపూర్ణ కృషి చేస్తానని విశాఖ ఉత్తర నియోజక వర్గం శాసన సభ్యులు పి విష్ణు కుమార్ రాజు భరోసా కల్పించారు. ఎన్నికల్లో విజయ ఢంకా మ్రోగించిన సందర్భంగా తెలుగుదేశం బ్రాహ్మణ సాధికార సమితి విశాఖ పార్లమెంట్ కన్వీనర్ వంగూరి గణేష్, సారథ్యంలోని బృందం ఆయనకు చిరు సత్కారం చేసింది. దుశ్శాలువ తో, సింహాచల క్షేత్ర శ్రీ లక్ష్మీ వరాహ స్వామి జ్ఞాపిక, అందించి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి లోని తెలుగు దేశం, జనసేనా పార్టీలు రూపొందించిన మ్యానిఫెస్టోలో నీ అంశాల అమలుకు కృషి చేస్తానని తెలిపారు.

ఆయన్ను కలిసిన బృందంలో శాయి రామ్ సీవీఎస్ ( డి ఎన్ ఎస్), అడ్వకేట్ చరణ్, రాజేష్, ఆదిభట్ల శ్రీనివాస్, భగవాన్, విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బెయిల్‌పై స్టే విధించిన ఢిల్లీ హైకోర్టు



న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కి ఊరట దక్కలేదు. లిక్కర్ పాలసీ కేసులో ట్రయల్ కోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వులపై మంగళవారం ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సమర్పించిన నివేదికలోని అంశాలను సరిగా విచారించలేదని పేర్కొంది. ఆయా పార్టీలు దాఖలు చేసిన వేల పేజీల పత్రాలను పరిశీలించడం సాధ్యం కాదని ట్రయల్ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలను హైకోర్టు ప్రస్తావించింది. కోర్టు నిర్ణయం పూర్తిగా అనైతికమని పేర్కొంది. బెయిల్ దరఖాస్తుపై విచారణ సమయంలో ఇడి నివేదికను ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోలేదనడాన్ని ప్రతిబింబిస్తుందని హైకోర్టు పేర్కొంది. ఇడి నివేదికను అనుమతిస్తున్నామని, బెయిల్ ఉత్తర్వులపై స్టే విధిస్తున్నట్లు పేర్కొంది.

జూన్ 20న ట్రయల్ కోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వులను ఇడి సవాలు చేసి.. ఆ వెంటనే తాత్కాలికంగా స్టే తెచ్చుకున్న సంగతి తెలిసిందే. హైకోర్టు ఆదేశాలపై కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకునేలా

(మిగతా 2లో)

## ఏపీలో బ్లాక్ చేసిన న్యూస్ చానళ్లను పునరుద్ధరించండి: ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు



ఏపీలో సాక్షి, టీవీ9, ఎన్టీవీ, 10టీవీ ప్రసారాలను పునరుద్ధరించాలంటూ ఢిల్లీ హైకోర్టు నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. భావవ్యక్తీకరణ స్వేచ్ఛను ఎవరూ అడ్డుకోజాలరని న్యాయస్థానం స్పష్టం చేసింది. బ్లాక్ చేసిన చానళ్లను వెంటనే పునరుద్ధరించి, ప్రసారం చేయాలని ఆదేశించింది. ఈ మేరకు 15 మంది ఎంఎస్‌ఓలకు ఆదేశాలు జారీ చేసింది.

ఢిల్లీ హైకోర్టు తీర్పుపై జాతీయ స్థాయి మీడియా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. న్యూస్ బ్రాడ్ కాస్టర్స్ ఫెడరేషన్ (ఎన్ బీఎఫ్), న్యూస్ బ్రాడ్ కాస్టర్స్ అండ్ డిజిటల్ అథారిటీ (ఎన్ బీడీఏ) ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను స్వాగతించాయి. బ్లాక్ చేసిన న్యూస్ చానళ్లను పునరుద్ధరించాలని ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని ఎన్ బీఎఫ్ అభివర్ణించింది.

భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం వంటిదని, ఢిల్లీ హైకోర్టు తీర్పుతో ఆ విషయం మరోసారి స్పష్టమైందని వివరించింది. ఆంధ్రప్రదేశ్ లో కొత్త ప్రభుత్వం వచ్చాక కేబుల్ ఆపరేటర్లపై ఒత్తిడి తీసుకువచ్చారని ఆరోపించింది.

ఇక, ఎన్ బీడీఏ స్పందిస్తూ... ఏ అంశాలు ప్రసారం చేయాలన్న దానిపై న్యూస్ చానళ్లకు స్వతంత్రం ఉంటుందన్న విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని హితవు పలికింది. మీడియా స్వేచ్ఛలో ఎలాంటి జోక్యాలు ఉండరాదని స్పష్టం చేసింది.

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడును కలిసిన ప్రధాని మోడీ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుతో సమావేశమయ్యారు. మంగళవారం ఢిల్లీలోని త్యాగరాజ్ మార్గ్‌లోని వెంకయ్య నాయుడు నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరూ జాతీయ ప్రయోజనాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. వీరిద్దరి భేటీపై మోడీ ట్వీట్ చేశారు. తాను వెంకయ్య నాయుడును కలిశానని, ఆయనతో దశాబ్దాలుగా పని చేసే అవకాశం లభించిందని వ్యాఖ్యానించారు. భారతదేశ పురోగతి పట్ల ఆయన వివేకం, అభిరుచిని ఎప్పుడూ ప్రశంసించానని అన్నారు.

అలాగే మోడీ తన నివాసానికి వచ్చి కలిశారని, భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన మోడీకి ఈ సందర్భంగా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశాని వెంకయ్యనాయుడు ట్వీట్ చేశారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన

(మిగతా 2లో)

## జివిఎంసి లో స్టాప్ డయేరియాపై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో స్టాప్ డయేరియా పై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడమైనదని కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ (డెవలప్మెంట్) కె.ఎస్.విశ్వనాథన్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ 2024 కార్యాచరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అతి సారవ్యాధి వ్యాపించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అందుకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సిటీ ఆపరేషన్ సెంటర్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఈ కంట్రోల్ రూమ్ 24X7 పనిచేస్తుందని, మురుగు నీరు నీటి సరఫరాలో కలుషితమైనా, కాలువలు, గెడ్డలు పొంగిపొరలినా, మలేరియా, డయేరియా, డెంగ్యూ వ్యాధులు సోకినా వెంటనే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 0891-2869109 కు ప్రజలు ఫోన్ చేయవచ్చని తెలిపారు. స్టాప్ డయేరియా క్యాంపెయిన్ 2024 కార్యక్రమం జులై 1 నుండి ఆగస్టు 31 వరకు రెండు నెలలు పాటు కొనసాగుతుందని తెలిపారు. వార్డు సచివాలయాల పరిధిలో సచివాలయ ఏఎన్ఎం లతో ప్రతి ఇంటికి వెళ్లి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అతిసార వ్యాధిపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ప్రత్యేక పరిశుభ్రత పై అవగాహన, వ్యర్థాల సేకరణ, ప్రజా మరియు సామాజిక మరుగుదొడ్ల ప్రతిరోజు శుభ్రపరచడం, ఎప్పటికప్పుడు నీటి నాణ్యత పరీక్షలు చేపట్టడం, సురక్షిత త్రాగునీరు సరఫరా, గెడ్డలు, కాలువలలో పూడికలు తొలగింపు, ఇంటింటికి అతిసార వ్యాధి, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగడం, పరిశుభ్రత కలిగి ఉండాలని, మొదలైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు డయేరియా, మలేరియా, డెంగ్యూ


(మిగతా 2లో)

## లోక్ సభ స్పీకర్ ఎంపికపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమ య్యాయి. లోక్ సభకు ఎన్నికైన ఎంపీలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిసున్నారు. అయితే స్పీకర్ ఎంపిక విషయంలో ఎన్డీయే, ఇండియా కూటమి మధ్య పోటీ నెలకొంది. రెండోసారి ఓం బిర్లాను స్పీకర్ గా ఎంపిక చేసింది ఎన్డీయే కూటమి.

(మిగతా 2లో)



"గిన్నెలకు మాట్లు వేస్తాం"
అని మన చిన్నప్పుడు
వచ్చేవాళ్ళు... గుర్తుందా..?
వాళ్ళ మనవలే వీళ్ళు..!

## నేడు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో బుధవారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ వి జానకి తెలిపారు. స్థానికం గా మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆమె పేర్కొంటూ మండల పరిషత్ అధ్యక్షులు అధ్యక్షతన జరగనున్న సమావేశంకు సర్పంచ్ లు, ఎంపీటీసీ, వివిధ విభాగ అధికారులు తప్పక హాజరు కావాలని ఆమె ఆ ప్రకటన లో కోరారు.

## ఈ నెల 27 న రైతులకు రాయితీ పై విత్తనాల పంపిణి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో ఈ నెల 27 న రైతులకు రాయితీ పై విత్తనాల పంపిణి కార్యక్రమం చేపట్టనున్నట్లు వ్యవసాయ శాఖ మండల అధికారిణి శివ కోమలి తెలిపారు. స్థానికం గా మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆమె పేర్కొంటూ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (భీమిలి) బి విజయ్ ప్రసాద్ సూచనల మేరకు 2024 ఖరీఫ్ సీజన్ కు గాను వ్యవసాయ సాగు కోసం మండలం లో గల రైతులందరికి రాయితీ పై విత్తనాలు పంపిణి చేసే కార్యక్రమం(27 వ తేదీ సాయంత్రం) లో ముఖ్య అతిధిగా స్థానిక ఎం ఎల్ ఏ గంటా శ్రీనివాసరావు హాజరుకానున్నారని ఆమె పేర్కొన్నారు. కావున రైతులు అందరూ పాల్గొని అవకాశాన్ని సద్వినియోగ పరుచికోవాలని ఆమె ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## స్పీకర్ కు జగన్ లేఖ... బహిరంగ లేఖతో బదులిచ్చిన బుద్ధా వెంకన్న

ఏపీ అసెంబ్లీలో తమకు విపక్ష హోదా ఎందుకివ్వరంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడికి వైసీపీ అధ్యక్షుడు జగన్ లేఖ రాయడం తెలిసిందే. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చే ఉద్దేశం లేనందువల్లే... ముఖ్యమంత్రి, మంత్రులు ప్రమాణం చేసిన తర్వాత తనతో ప్రమాణం చేయించారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. జగన్ లేఖపై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న ఘాటుగా స్పందించారు. జగన్ లేఖకు ఓ బహిరంగ లేఖతో బదులిచ్చారు.

జగన్ మోహన్ రెడ్డీ... నాడు టీడీపీకి 23 మంది ఎమ్మెల్యేలు ఉంటే... నలుగురిని లాక్కుని, ఇంకో ఇద్దరిని కూడా లాక్కుందాం అని ప్రయత్నించి చంద్రబాబుకు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేద్దాం అనుకున్నది నువ్వు కాదా? అని బుద్ధా వెంకన్న సూటిగా ప్రశ్నించారు.

"నువ్వు ఈ లేఖ రాసే ముందు ఓసారి రాజ్యాంగ నిపుణులను కనుక్కోవాల్సింది. ఇంకా నీ పదవీ కాంక్ష తీరలేదా? మీరు... ప్రస్తుత సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడు గురించి మాట్లాడలేదా? వాళ్ల గురించి మీరు మాట్లాడిన మాటలు చూస్తే మీకు ప్రతిపక్ష హోదా కాదు కదా... అసెంబ్లీలో కూర్చునే అర్హత కూడా ఉండదు. మీకు ప్రతిపక్ష హోదా లేకుండా చేసింది చంద్రబాబు కాదు... ప్రజలు. ముందు ఈ విషయాన్ని గమనించండి" అంటూ బుద్ధా వెంకన్న తన లేఖలో పేర్కొన్నారు.

# అప్పు ఎగ్గొట్టేందుకు హైడ్రామా..




రాము..వీరాంజినేయులు ఇద్దరూ బంధువులే. వరుసకు బావ, బావమరదులు అవుతారు. అయితే రాము మంగళ గిరిలో నివాసం ఉంటుండగా, వీరాంజినేయులు తాడేపల్లిలో ఉంటూ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తుంటాడు. అయితే రాము బంగారు వ్యాపారం చేస్తున్నాడు. బంగారు వ్యాపా రంలో పెట్టుబడి పెట్టమని రాము చెప్పగా పలు దఫాలుగా 90 లక్షల వరకూ వీరాంజినేయులు ఇచ్చాడు. అయితే గత కొంతకాలంగా తాను పెట్టిన పెట్టుబడి డబ్బులు ఇవ్వాలంటూ వీరాంజినేయులు.. రాముపై ఒత్తిడి చేస్తున్నాడు.

దీంతో ఒత్తిడి తట్టుకోలేని రాము ఏదైనా సలహా చెప్పమని తన స్నేహితుడు రత్నం వద్దకు వెళ్లాడు. రత్నం తన స్నేహితుడైన బబ్లూ వద్దకు రామును తీసుకెళ్లాడు. అక్కడ ముగ్గురు కలిసి దోపిడి డ్రామాకు తెరదీశారు. తాను విజయవాడ నుండి బంగారు తీసుకొస్తుండగా కొట్టి ఆ బ్యాగ్ తీసుకెళ్లాలని అలా చేస్తే పది లక్షలు ఇస్తానని రాము.. బబ్లూతో చెప్పాడు. ఇందుకు ఒప్పుకున్న బబ్లూ.. అతని స్నేహితులైన ప్రసన్నతో అసలు విషయం చెప్పి సాయం చేస్తే ఐదు లక్షలు ఇస్తానని ఒప్పుకున్నాడు. ఇందుకు సరే అన్న ప్రసన్న ఆ సమయం కోసం వేచి చూస్తున్నాడు.

గత ఆదివారం రాము.. వీరాంజినేయులుకి ఫోన్ చేసి తాను హైదరాబాద్ నుండి బంగారం తీసుకొస్తున్నానని.. తనను ఇంటికి తీసుకెళ్లడానికి విజయవాడలోని బస్టాప్ వద్దకు రావాలని చెప్పాడు. ఆ తర్వాత ఇద్దరూ కలిసి మంగళగిరి బయలు దేరారు. అప్పటికే బ్యాగ్‌లో ఉన్న కేజీన్నర బంగారాన్ని రాము.. వీరాంజినేయులకు చూపించాడు. దీంతో నమ్మకం వచ్చిన వీరాంజినేయులు మంగళగిరి వెళ్లేందుకు రాము బైక్ ఎక్కాడు. తాడేపల్లిదాటి కొలనుకొండ వద్దకు రాగా ముగ్గురు వ్యక్తులు బైక్‌పై ఫాలో అవుతూ రామును అడ్డగించి అతని వద్ద నున్న బ్యాగ్ లాక్కొని పారిపోయారు. దీంతో కంగు తిన్న బావమరుదులు వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. అనంతరం విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందారు.

పోలీసులు రంగంలోకి దిగి తాడేపల్లి పరిసర ప్రాంతాలను జల్లెడ పట్టారు. అయితే రాము ప్రవర్తనపై అనుమానం వచ్చిన వీరాంజినేయులు.. పోలీసుల వద్దకు వెళ్లి రాము ప్రవర్తన అసహజంగా ఉందని చెప్పాడు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు రాముని అదుపులోకి తీసుకొని విచారించగా దోపిడి గుట్టు రట్టైంది. నకిలీ బంగారం తీసుకొచ్చి అది దోపిడికి గురైనట్లు తానే నాటకం ఆడానని, వీరాంజినేయులకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వలేకే ఇదంతా చేసినట్లు రాము పోలీసులు ఎదుట అంగీకరించాడు. రాముతో పాటు అతనికి సహకరించిన అందరిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# పాఠశాలల అభివృద్ధియే లక్ష్యం గా కృషి చేయాలి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): మండలం లో అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధియే లక్ష్యం గా కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ వి జానకి మండల కమిటీ ని కోరారు."నేను బడికి పోతా" కార్యక్రమం లో భాగం గా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో మంగళవారం మండల విద్యా కమిటీ ఏర్పాటయింది. కమిటీ చైర్పర్సన్ గా మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ వి జానకి, కన్వీనర్ గా ఎంఈఓ-1 శివరాణి,సభ్యులుగా తహసీల్దారు టి గోవింద, ఐసిడిఎస్ పిఓ శ్రీదేవి, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి గంగా కుమారి, జి రమాదేవి( సంఘీక సంక్షేమం), పాఠశాల సముదాయ కమిటీ అధ్యక్షులు, చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్నూరు మురళీ మోహన్ నియమితులయ్యారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ వయస్సు కు తగ్గ రీతిలో విద్యార్థులను ఆయా తరగతుల్లో చేర్పించి వారికి బ్రిడ్జి కోర్స్ పై శిక్షణ ఈయాలని కోరారు. కన్వీనర్,ఎంఈఓ శివరాణి మాట్లాడుతూ బడి బయట ఉన్న 18 సంవత్సరాల లోపు పిల్లలను జులై 24 లోపు పాఠశాలల్లో చేర్పించి విద్యను అభ్యసించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె కోరారు.పాఠశాల సముదాయ కమిటీ అధ్యక్షులు పి మురళీ మోహన్ రావుపలు సూచనలు చేసారు.కార్యక్రమం లో ఎంఈఓ - 2 జయప్రద, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పైడిమాంబ జాతర

### దర్శించుకున్న మేయర్ దంపతులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు దీనదయాల్ పురంలో వేంచేసి ఉన్న పైడిమాంబ జాతర మూడ్రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. గత 18న చాటింపు వేయగా, 23న తొలేళ్ల పండగ నిర్వహించి నట్టు ఆలయ కమిటీ పేర్కొంది. 24న పూజలు నిర్వహించగా, 25న పండగ ఊరేగింపు చేపట్టారు. మంగళవారం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శ్రీనివాస్ దంపతులు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వచ్చే నెల 2న మూరు వారం పండగ ఉంటుందని, అదే రోజు మధ్యాహ్నం భారీ అన్న సంతర్పణ ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు బొంతా నాగరాజేంద్రప్రసాద్ శర్మ తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధన లపై విద్యార్థులకు అవగాహన



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక తగరపువలస పరిధి బంగ్లామెట్ట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనల పై విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. దీనిలో పాల్గొన్న భీమిలి ట్రాఫిక్ ఎస్ ఐ చిరంజీవి విద్యార్థులకు రావు ట్రాఫిక్ నిబంధనలను తెలియజేసి అనంతరం రోడ్ పై నడిచేటప్పుడు, వాహనాల పై వెళ్ళేటప్పుడు, ప్రయాణించేటప్పుడు ఎటువంటి నిబంధనలు పాటించాలో నాటక రూపం లో కళ్ళకు కట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్ర ప్రదేశ్ ఫెడరేషన్ అఫ్ యూనివర్సిటీ టీచర్స్ గౌరవ అధ్యక్షుడు ఆచార్య జాలాది రవి, సభ్యుడు ఆచార్య రవికుమార్ విద్యా శాఖా మంత్రి శ్రీ నారా లోకేష్ ను కలిసి అభినందనలు తెలిపారు.

లోకేష్ నాయకత్వంలో యూనివర్సిటీ లు అభివృద్ధి పదంలో నడుస్తాయన్నారు. విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

బుధవారం 26-06-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, గ్రీష్మరుతువు
జ్యేష్ఠమాసం

పంచాంగం

| | |
|---|---|
| తిథి | : బ. పంచమి రా. 10.52 |
| నక్షత్రం | : ధనిష్ఠ ప. 03.41 |
| వర్జ్యం | : రా. 10.27 ల 11.57 |

## (మొదటి పేజీ తరువాయిలు)

## జులైలో రష్యా పర్యటనకు మోదీ

అందుకే ఆయన తన దేశంలో పర్యటించాలని గతంలో ఆకాంక్షించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మోదీ పర్యటన ఉండనున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు, పుతిన్ మాత్రం భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జీ20 సదస్సుకు హాజరుకాలేదు. దీనిపై ఆయన గతంలో స్పష్టత ఇచ్చారు. సమావేశాల సమయంలో నా స్నేహితులకు ఎందుకు సమస్యలు సృష్టించాలి?" అని వ్యాఖ్యానించారు. ఇక ఇటీవల ఉక్రెయిన్‌లో శాంతి సాధనకు స్విట్జర్లాండ్‌లో నిర్వహించిన సదస్సులో భారత్ తన ప్రతినిధిని పంపింది. స్విస్ శాంతి సాధన సదస్సు సంయుక్త ప్రకటనపై భారత్ సంతకం చేయలేదు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వెంటనే ముగిసిపోవాలని భారత్ బలంగా కోరుకుంటున్నా, మాస్కోతో ద్వైపాక్షిక బంధాన్ని విచ్ఛిన్నం చేసుకోవడానికి సిద్ధంగా లేదని ఈ పరిణామం వెల్లడి చేసింది.

## మళ్లీ జన్మ ఉంటే కుప్పం ముద్దుబిడ్డగానే పుడతా: చంద్రబాబు

కేబినెట్‌లో 8మంది బీసీలకు అవకాశం కల్పించాం. వైకాపా పాలన పీడకల.. అలాంటిది ఎప్పుడూ చూడలేదు. వైకాపా ప్రభుత్వ దౌర్జన్యాలను ప్రజలు అసహ్యించుకున్నారు. ఏ తప్పూ చేయకున్నా 30 మంది కార్యకర్తలను జైల్లో పెట్టారు. కుప్పం ప్రశాంతమైన స్థలం.. ఇక్కడ హింసకు చోటు లేదు. కుప్పంలో రౌడీయిజం చేసేవారికి అదే కడపటి రోజు.. జాగ్రత్త" అని చంద్రబాబు హెచ్చరించారు.

ఐదేళ్లుగా కుప్పంలో ఎలాంటి అభివృద్ధీ లేదని.. అభివృద్ధి పనులు ఇవాళ్టి నుంచే ప్రారంభిస్తున్నట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. " నియోజకవర్గంలోని ప్రతి ఊరిలో తాగునీరు, డ్రైనేజీలు, వీధిదీపాలు ఏర్పాటు చేస్తాం. అన్ని గ్రామాలకు కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా మళ్లీ మినరల్ వాటర్ ఇస్తాం. అన్ని గ్రామాలు, పంట పొలాల వద్దకు రోడ్లు వేస్తాం. హంద్రీ-నీవా కాలువను ఇప్పుడే పరిశీలించా. కుప్పంలోని నాలుగు మండలాలను ఆదర్శపట్టణాలుగా అభివృద్ధి చేస్తాం. వీలైనంత తొందరలోనే కుప్పంకు విమానాశ్రయం వస్తుంది. స్థానిక ఉత్పత్తులను కుప్పం నుంచి ఎయిర్ కార్గో ద్వారా విదేశాలకు పంపిస్తాం.

ఇంటికి రెండు ఆవులు ఇస్తే ఆరోజు నన్ను ఎగతాళి చేశారు. కుప్పంలో ప్రస్తుతం 4లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయి... 10లక్షల లీటర్లకు చేరేలా చూస్తాం. పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమను మరింత ప్రోత్సహిస్తాం. తేనె ఉత్పత్తి మరింత పెరిగేలా చర్యలు చేపడతాం. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా చేస్తాం. ఏ కుటుంబంలోనూ పేదరికం ఉండకూడదన్నదే నా ఆశయం. కుప్పం బస్టాండ్, డిపో రూపురేఖలు మార్చి.. ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువస్తాం. మల్లన్న, రాళ్లమణుగూరును మండలాలు చేస్తాం. కుప్పం భవిష్యత్‌లో రైల్వే జంక్షన్‌లా మారే అవకాశముంది. వి.కోట-పలమనేరు రోడ్డును నాలుగులేన్లుగా మార్చాలి. ఫోర్ లేన్ రోడ్డు వేస్తే బెంగళూరుకు గంటలోనే వెళ్లొచ్చు" అని చంద్రబాబు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ టెట్ 2024 ఫలితాలు విడుదల..

ఐడీ, పుట్టిన తేదీలను నమోదు చేసి తుది ఫలితాలను తెలుసుకోవచ్చు. కాగా టెట్‌లో సాధించిన మార్కులకు జీవితకాల వ్యాలిడిటీ ఉంటుంది. ఏపీ డీఎస్సీలో ఈ టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుందన్న సంగతి తెలిసిందే.

## గంజాయికి బానిసైన యువత

చోరీలతో పాటు సెల్ ఫోనులను చోరీచేస్తు వారి జల్సాలకు,మత్తు పదార్థాలకు బానిసలుగా మారు తున్నారు ఇప్పటివరకు 9 చోట్ల మొబైల్స్ ద్విచక్ర వాహనాలు ఈ ముఠా చోరీలకు పాల్పడ్డారని డీసీపి తెలిపారు చోరీలకు పాల్పడుతున్న నలుగురిలో ఇద్దరు మైనర్లు ఉన్నట్లు డీసీపి తెలిపారు.

విలేకర్ల సమావేశంలో ఏసీపి సీహెచ్ శ్యామలరావు, క్రైం ఇనస్పెక్టర్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బెయిల్‌పై స్టే విధించిన ఢిల్లీ హైకోర్టు

తక్షణమే జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు విముఖత వ్యక్తం చేసింది. హైకోర్టు తీర్పు అనంతరం స్పందిస్తామని తెలిపింది.

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడును కలిసిన ప్రధాని మోడీ

వివిధ అంశాలపై ఈ సందర్భంగా మా అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నాము. నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోయే సంవత్సరాలలో భారత్ మరింత ప్రకాశిస్తుందని, సరి కొత్త శిఖరాలకు చేరుతుందని ఆశిస్తున్నాను అని అన్నారు.

## జివిఎంసి లో స్టాప్ డయేరియాపై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

వ్యాధులపై నివేదిక సమర్పించాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను కమీషనర్ ఆదేశించారు.

స్వయం సహాయక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి అతిసారవ్యాధి కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలలో అవగాహన కల్పించే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని, అతిసార వ్యాధి వ్యాప్తి పై ప్రజల అవగహన కొరకు హోర్డింగులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవిడి ఫణి రామ్ ను ఆదేశించారు. నగరం లో గల ప్రజా మరియు సామాజిక మరుగు దొడ్లులో మౌళిక సదుపాయాలపై తనిఖీలు నిర్వహించాలని ప్రధాన వైద్యాధికారికి కమీషనరు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్.రవి, బయాలజిస్ట్ సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ స్పీకర్ ఎంపికపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కీలక వ్యాఖ్యలు

అందుకు సంబంధించి ఆయన నామినేషన్ కూడా దాఖలు చేశారు. అదే క్రమంలో ఇండియా కూటమి తరపున సురేష్ చేత నామినేషన్ దాఖలు చేయించారు. దీనిపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి స్పందించారు. ఈరోజు తాము స్పీకర్ పదవికి సంబంధించి ప్రతిపాదనను అధికారులకు అందజేశామని, తమ వద్ద స్పీకర్‌ను ఎన్నుకునేందుకు తగిన సంఖ్యాబలం ఉందన్నారు. అయినప్పటికీ ఇండియా కూటమి స్పీకర్ పదవికి నామినేషన్ వేయడం పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం అని తెలిపారు.

అయితే స్పీకర్ ఎంపిక విషయంలో తమ పార్టీ నుంచి మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షాలు ఇండియా కూటమి నేతలతో మాట్లాడారని చెప్పారు. ఇదే క్రమంలో స్పీకర్ పదవికి మద్దతు ఇవ్వాలంటే డిప్యూటీ స్పీకర్ పదవి తమకు కేటాయించాలని వారు కోరినట్లు చెప్పారు. అయితే డిప్యూటీ స్పీకర్ అంశాన్ని ఇండియా కూటమి నేతలు లేవనెత్తినట్లు తెలుస్తోంది. ఆ పదవిని నిర్ణయించినప్పుడు తిరిగి చర్చలు జరుపుతామని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇండియా కూటమి నేతలతో చెప్పినట్లు ప్రహ్లాద్ జోషి వివరించారు. ఏది ఏమైనా పార్లమెంట్‌లో స్పీకర్ ఎన్నికకు కావల్సిన సంఖ్యాబలం తమవద్ద ఉందని ఇండియా కూటమి నేతలు తమ నిర్ణయంపై పునరాలోచన చేయాలని, లోక్ సభ స్పీకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు మద్దతు ఇవ్వాలని తాను ప్రతిపక్ష నేతలను కోరుతున్నానన్నారు.

## శ్రీక్షేత్రమ్ లో శ్రీనివాసునికి పంచామృతాభిషేకాలు



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువైయున్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీనివాసునికి పంచామృతాభిషేకాలు చేసారు. మంగళవారం ఉదయం శ్రవణనక్షత్రాన్ని పురస్కరించుకుని దేవలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ శ్రీనివాసునికి పంచామృతాభిషేకాలు చేసారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజా మన్నే, భక్తులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
బుధవారం 26-06-2024

## ఆ రోజు "అత్యయిక పరిస్థితి"

భారత ప్రజాస్వామ్య చరిత్రలో జూన్ 25, 1975 అనే రోజు ఒక పెద్ద చీకటి అధ్యాయం... మన దేశ ప్రజాస్వామ్యానికి అదో అతి పెద్దటి నల్లమచ్చ ఆ రోజు... ఒక పెద్ద గొడ్డలిపెట్టు ఆ రోజు. అంతకు కొన్ని రోజుల ముందు "ఎన్నో అక్రమాలకు పాల్పడి రాయబరేలి లోకసభ నియోజకవర్గం నుండి MP గా ఎన్నికైన తన ఎన్నిక చెల్లదు... " అని అలహాబాద్ హైకోర్టు తన ఎన్నికను కొట్టేస్తూ తీర్పు ఇవ్వగానే వెన్వెంటనే ఇందిరా గాంధీ జూన్ 25 రోజు అర్ధరాత్రి దేశం మొత్తంలో "అత్యయిక పరిస్థితి" ప్రకటించి, రాత్రికి రాత్రే దేశం మొత్తంలో ఒక లక్షా ఇరువది వేల (1,25000)మందిని పైగా జైల్లల్లో వేయించింది. ఇక వారి అరెస్టును ప్రశ్నిస్తూ కోర్టుల్లో "బేయిళ్ళు" కూడా వేయడానికి వీలులేకుండా ఒక్క కలం పోటుతో చట్టాల్ని మార్చేసింది రాహుల్ గాంధీ వాళ్ళ నాన్నమ్మ ఇందిరా గాంధీ.

ఇకదే సమయంలో 42వ రాజ్యాంగ సవరణ చేయడం ద్వారా "భారత రాజ్యాంగం" మౌలిక స్వరూపాన్ని కూడా ఒక్క ఉదుటన మార్చేసింది. ఇంకలాగే దేశంలో ఎన్నికలు రద్దుచేయబడ్డాయ్... ఎన్నో పత్రికలకు తాళాలు వేయబడ్డాయ్. ప్రతిపక్ష నాయకులు అందరూ జైళ్ళల్లో కుక్కబడ్డారు. మొత్తం రాజ్యాంగవ్యవస్థలకు అంక్షలు విధించబడ్డాయ్. ఆనాటి లోకసభ కాలపరిమితి 5 సంవత్సరాలు దాటినప్పటికీ మళ్ళీ ఎన్నికలు జరుపకుండా అప్పటి ఆ లోకసభ కాలపరిమితి నిరవధికంగా పెంచేసి తనే ప్రధాన మంత్రిగా కొనసాగేలా కూడా సవరణ చేసింది ఆ ఇందిరా గాంధీ. అలా మొత్తం రాజ్యాంగవ్యవస్థల్ని తన గుప్పిట్లోకి తెచ్చుకొని, చివరికి దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు కూడా తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు ఇవ్వకుండా కట్టడి చేసింది ఆ "అత్యయికపరిస్థితి"తో... ఇకా తరువాత 1977 లో దేశం మొత్తంలో ప్రజాతిరుగుబాటు తీవ్రంగా రావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో "అత్యయిక పరిస్థితి"ని ఎత్తేసాక, ఆనక జరిగిన లోకసభ ఎన్నికల్లో ఆ ఇందిరా గాంధీ అధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీనే కాకుండా చివరికి ఇందిరా గాంధీ కూడా చిత్తుచిత్తుగా ఓడిపోయింది.

మొత్తం రాజ్యంగాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్న ఇకలాంటి నియంత ఇందిరా గాంధీ మనుమడైన రాహుల్ గాంధీ ఇవ్వాళ్ల ప్రజాస్వామ్యం... రాజ్యాంగం గురించి తెగ లెక్చర్లు ఇస్తున్నాడు. సుద్దులు చెబుతున్నాడు. ఇంక విచిత్రం... విడ్డూరం ఏంటంటే... ఈ రాహుల్ గాంధీ నాన్నమ్మ ఇందిరా గాంధీ తరువాత అధికారంలో కొచ్చిన ఈయన గారి తండ్రి రాజీవ్ గాంధీ ఏం తక్కువ తినలేదు. ఆయన హయాంలో కూడా మన "భారత రాజ్యాంగం" ఎన్నోమార్లు సవరణలకు గురైంది. పైగా విడాకులు పొందిన "షా బానో బేగం" అనే ఓ ముస్లిం మహిళ కేసులో విడాకులు తీసుకున్న ముస్లిం మహిళకు ఆ భర్త "భరణం" ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా రాజీవ్ గాంధీ ఏకంగా "భారతరాజ్యాంగం"కే సవరణ చేసి, సుప్రీంకోర్టు ఆ తీర్పును తుంగలో తొక్కిన అత్యంత ఘన చరిత్ర ఈ రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీది.

ఇప్పటివరకు "భారత రాజ్యాంగం"లో మొత్తం 106 మార్లు సవరణలు చేస్తే, అందులో నూరు(100) కు పైగా "రాజ్యాంగ సవరణలు" ఒక్క కాంగ్రెస్ పార్టీనే చేయడం విశేషం, ఇంకా పైగా ఆ సవరణలు అన్నీ కూడా రాజ్యాంగం యొక్క మౌలిక స్వరూపాల్ని మార్చేవే కావడం ఇక్కడ గమనార్హం. ఇకలా "భారతరాజ్యాంగం"ను ఎన్నోమార్లు అవమానించిన కాంగ్రెస్ పార్టీకి మరియు ఆ ఇందిరా & రాజీవ్ కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీ మరియు ఆయన కాంగ్రెస్ పార్టీ BJP రాజ్యాంగాన్ని మార్చేస్తున్నదనే ఇవ్వాళ్ల విపరీతంగా విషదుష్ప్రచారం చేసినే నిన్నటి లోకసభ ఎన్నికల్లో కాసింత లబ్ధి పొందారు, ఇకలాగే నిన్న కొత్తగా లోకసభకు ఎన్నికైన సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తున్న సమయంలో కూడా నిన్న ఆ "భారత రాజ్యాంగం"ను చేతిలో పట్టుకు ఊపుతూ లోకసభ సాక్షిగా రాహుల్ గాంధీ "భారత రాజ్యాంగం"ను మరోసారి తీవ్రంగా అవమానం చేసాడు.

ఇలా తాను చేసిన... చేసే తప్పుల్ని ఎదుటివారికి ఆపాదిస్తూ కాంగ్రెస్ పార్టీ మనస్తత్వాన్ని అణువణువూనా ఒంటబట్టించుకున్న రాహుల్ గాంధీ మన భారతప్రజాస్వామ్య వ్యవస్థకే కాదు... మన భారత దేశ ఉనికికి కూడా అత్యంత ప్రమాదకారి.

# ఘనంగా ముగిసిన సిబిసి యోగా చిత్రప్రదర్శన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో అఫ్ కమ్యూనికేషన్(సిబిసి) నగరంలో యోగా విలేజ్ వద్ద నిర్వహిస్తున్న ఐదు రోజుల చిత్ర ప్రదర్శన మంగళవారం ఘనంగా ముగిసింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21 నుంచి ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను పార్లమెంట్ సభ్యుడు శ్రీ భరత్ లాంఛనంగా ప్రారంభించారు. ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ ప్రదర్శనలో యోగాసానాలు, యోగ ప్రక్రీయలు, వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఎల్ సిడి తెర, వర్చువల్ రీయాలిటీ(విఆర్) వంటి అత్యాధునిక ప్రచార సాధనాలతో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించారు. విశాఖ సాగర తీరంలో ప్రప్రథమంగా ఏర్పాటు చేసిన ఈ యోగా చిత్రప్రదర్శనను తిలకించడానికి బీచ్ సందర్శకులు అసక్తిచూపారు. ఈ ప్రదర్శనలో యోగా నిపుణులు యోగాపై శిక్షణిస్తుండడంతో సందర్శకులు, స్థానికులు యోగాసానాలపై మెలకువలు తెలుసుకున్నారు. ఈ చిత్ర ప్రదర్శనలో భాగంగా వివిధ కళాశాలలు, పాఠశాలల్లో యోగాపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రదర్శనలో భాగంగా నగరానికి చెందిన వివిధ కళాబృందాలు ప్రదర్శనలిచ్చాయి. వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులు చిత్రప్రదర్శనను తిలకించడంతో పాటు యోగాలో పాల్గొని మెలకువలు తెలుసుకున్నారు. ఈ చిత్రప్రదర్శనను సిబిసి ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీ రాజేంద్రచౌదరీ పర్యవేక్షించగా, సిబిసి విజయవాడ డైరెక్టర్ పి.రత్నాకర్ సంచాలకులుగా ఉన్నారు. స్థానికంగా ఈ చిత్రప్రదర్శనను సిబిసి విశాఖపట్నం సహాయ సంచాలకుడు షఫి మహమ్మద్, గుంటూరు ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి రమేష్ చంద్ర, శ్రీకాకుళం ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి తారకప్రసాద్ సహకారం అందించారు. ఈ చిత్ర పదర్శన విజయవంతం కావడానికి సహకరించిన జిల్లా యంత్రాంగం, జివిఎంసి అధికారులు, ఆంధ్రాయూనివర్సిటీ విసి, రిజిస్ట్రార్, ఎయు యోగా విభాగం అధిపతి రమేష్ బాబు, స్థానిక పోలీసులకు సిబిసి అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం ముగింపు వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ-సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ వారి అధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్ని జూన్ 21 నుంచి 25వ తేదీ వరకు విశాఖపట్నం బీచ్ రోడ్ లో గల యోగ విలేజ్ నందు నిర్వహించడం జరిగింది. జూన్ 25వ తేదీన ముగింపు ఉత్సవం జరిగింది. సి బి సి అధికారులు షఫీ మహమ్మద్, తారక్ ప్రసాద్, రమేష్ చంద్ర, మరియు షరీఫ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పీపుల్స్ ఫర్ యూత్ వెల్ఫేర్ కల్చరల్ అసోసియేషన్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో బేటి పడావ్- బేటి బచావ్, మరియు యోగా వలన ఉపయోగాలను తెలియజేసే వీధి నాటిక ప్రదర్శించడం జరిగింది. ఇందులో పాల్గొన్న కళాకారులు సంస్థ అధ్యక్షురాలు డి. హేమ, నాగనబోయిన నాగేశ్వరరావు, నవరస మూర్తి, శ్రీకాంత్, తేజ, ఆకాష్, డప్పు ప్రసాద్ పాల్గొన్నారు. సి బి సి అధికారులు యోగా వలన ఉపయోగాలు తెలియజేశారు. అనంతరం కళాకారులను అభినందించారు.

Jock of the day

Teacher : సీనియర్ కీ జూనియర్ కీ తేడా ఏంటి?

Student : సముద్రానికి దగ్గరగా ఉండేవాడు సీనియర్ (sea+near)

జంతుప్రదర్శనశాలకు దగ్గరగా ఉండే వాడు జూనియర్ (zoo+near )

😎😂✨😉

Itz chinna boy kk 18

# ఫార్మా వ్యర్థ రసాయనాలు కలవడంతో మత్స్యసంపదకు భారీ నష్టం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం లో ముత్యాలంపాలెం ఫార్మా వ్యర్థ రసాయనాలు కలవడంతో మత్స్య సంపద భారీగా నష్టం వాటిల్లింది భారీ ఎత్తున కాలుష్యం రసానిక జలాలు ఉప్పుటేరులో కలవడంతో చేపలు భారీ ఎత్తున చనిపోయాయి దీనిపై సమగ్రమైన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గనిశెట్టి. సత్యనారాయణ డిమాండ్ చేశారు మంగళవారం ఆయన మాట్లాడుతూ సముద్ర జలాలు ఫార్మాపరిశ్రమల Swat కాలుష్యాన్ని గురవుతున్నట్లు ఇప్పటికే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేసినట్లు గని శెట్టి తెలిపారు. కేసు ఒకవైపు నడుస్తున్న స్థానిక ఫార్మా పరిశ్రమలు శుద్దచేయిని రసాయనిక వ్యర్థ జలాలను విడిచి పెట్టడం వలన మత్స్య సంపద నశించిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రెవెన్యూ, మత్స్య శాఖ, పోలీస్జిల్లా అధికారులు ఈ ఘటనపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

# "గంజాయి నిర్మూలనకు 100 రోజుల ప్రత్యేక ప్రణాళికతో పటిష్ట చర్యలు చేపట్టాలి"



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించి, దర్యాప్తులో ఉన్న సాధారణ, తీవ్రమైన మరియు ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, 174 సీఆర్పీసీ కేసులు, గంజాయి కేసులు మరియు మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగ్ లో ఉండడానికి గల కారణా లను సంబంధిత అధికారుల నుండి తెలుసుకొని త్వరిత గతిన దర్యాప్తు చేయుటకు పని సూచనలు చేస్తూ, గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు దిశా నిర్దేశం చేశారు.

అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ అధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో గంజాయి అక్రమ రవాణా ఇతర డ్రగ్స్ నివారణకు 100 రోజుల ప్రత్యేక కార్యచరణ అమలు చేయాలని ఆదేశించారు.

ప్రధానముగా ఒరిస్సా సరిహద్దు జిల్లాల నుండి మరియు ఏజెన్సీ ప్రాంతం వైపు నుండి వివిధ మార్గాల్లో గంజాయి అక్రమ రవాణా నిరోధించేందుకు అనకాపల్లి జిల్లాలో నాలుగు స్టాటిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడంతో పాటు డైనమిక్ వెహికల్ చెక్ పాయింట్లను గుర్తించడం జరిగింది. అంతేకాకుండా జిల్లాలో 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గంజాయి రవాణా కు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి నిఘా ఏర్పాటు చేశామన్నారు. గంజాయి రవాణా జరిగే మార్గాలను గుర్తించి వివిధ ప్రాంతాల్లో అకస్మిక తనిఖీలు నిర్వహించి, గంజాయి కేసుల్లో తప్పించుకు తిరుగుతున్న నిందితులను అరెస్టులు చేయడం, తరచూ నేరం చేసే గంజాయి నేరస్తుల మీద PITNDPS చట్టం, పీడీ యాక్ట్, ఎక్సర్నమెంట్ ద్వారా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరస్తులు అక్రమంగా సంపాదించిన ఆస్తులను చట్టప్రకారం స్వాధీనపరుచుకోవడం గురించి కూడా చర్చించారు.

జూన్ 26న జరుపుకునే అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ర్యాలీలు, అవగాహన సదస్సుల రూపంలో చేపట్టాలని సూచించారు.

రౌడీ షీటర్ అందరి పైన, ప్రత్యేక నిఘా ఉంచి, తరచూ వారికి కౌన్సిలింగ్ ఇస్తూ నేర ప్రవృత్తికి దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

జూన్ 29 న జరగబోవు జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కాంపౌండబుల్ కేసులను స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ తమ సిబ్బందితో ప్రత్యేక ప్రణాళికతో పనిచేసి, కోర్ట్ కానిస్టేబుల్స్/కోర్ట్ మానిటరింగ్ సెల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సమన్వయం ద్వారా ఎక్కువ కేసులు డిస్పోజ్ చేయడంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.

ఇరు పార్టీలు స్వచ్ఛందంగా రాజీ చేసుకోదగిన కేసుల్లో ఉభయ పక్షాల వారిని లోక్ అదాలత్ ప్రవేశపెట్టడం వలన ప్రజలకు సమయం వృధా కాకుండా మరియు డబ్బు వృధా కాకుండా చేయగలిగిన వారమవుతమన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే, ఇతర రోడ్డు మార్గాల్లో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, ఎన్ఫోర్స్మెంట్ కేసులు ఎక్కువ నమోదు చేయాలన్నారు. ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

పోలీస్ సిబ్బంది సంక్షేమం దృష్ట్యా వారి సమస్యలను తెలుసుకుని అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, పి.సత్యనారాయణ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు, ఇనస్పెక్టర్ లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, గణేష్, సతీష్ మరియు సంజీవరావు, ఎస్సైలు రామారావు, రఘువర్మ, జిల్లా సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# హయిగ్రీవ భూకేటాయింపులు రద్దు చేయండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అనధాశ్రమం, వృద్ధాశ్రమం ఏర్పాటుకు ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో వందల కోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం జరగడం, స్థలం చేతులు మారి పోలీసు స్టేషన్ కు ఎక్కిన కారణంగా భూకేటాయింపులు రద్దుచేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని జనసేన నేత పీతల మూర్తి యాదవ్ డిమాండు చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మయూర్ కు వినతి పత్రం అందజేశారు.

విశాఖపట్నం జిల్లా ఎండాడ గ్రామం సర్వే నంబర్ 92/3 లో 12.50 ఎకరాల కొండ పోరంబోకు స్థలాన్ని 2008 లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు నంబర్ 1447 ప్రకారం 2008 డిసెంబర్ ఆరవ తేదీన 10% శాతం స్థలంలో అనదాశ్రమం, వృద్ధాశ్రమం ఏర్పాటు,మిగతా 90 శాతంలో వయోవృద్ధులకు మాత్రమే గృహ నిర్మాణాలు చేసి విక్రయించే నిబంధనలతో హయగ్రీవ ఫార్మ్స్ అండ్ డెవలపర్స్ సంస్థకు 12.50 ఎకరాల కొండ పోరంబోకు స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. సకాలంలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయడంలో హయగ్రీవ సంస్థ విఫలం కావడంతో రెవిన్యూ అధికారులు ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని 2018లో వెనక్కు తీసుకున్నారని,దీనిపై హయగ్రీవ వారు కోర్టులో సవాల్ చేయగా మూడేళ్లలో ప్రభుత్వం కేటాయించిన ప్రతిపాదిత ప్రాజెక్టు అనగా 10శాతం లో అనాధ, వృద్ధాశ్రమాన్ని మూడేళ్ల నిర్మాణం చేసి 90శాతంలో వయోవృద్ధులకు గృహ నిర్మాణ ప్రాజెక్టును పూర్తి చేసుకోవాలని కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు.

**నిర్ణీత సమయం క్లాజ్ ను విస్మరించారు**

నిర్ణయాత సమయంలో ప్రాజెక్ట్ పూర్తి చేయకపోగా, ఈ ప్రాజెక్టు ప్రయోజనాలను విస్మరించి 26 మంది ప్రయివేట్ వ్యక్తులకు 32000 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసియున్నారు. స్థల కేటాయింపు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని,ఈ రిజిస్ట్రేషన్లను రిజిస్ట్రేషన్ శాఖ గుర్తించి రద్దు



చేసిందని గుర్తుచేశారు.భూమి క్రమబద్ధీకరణ, రహదారులు, డ్రైనేజీలు వంటి మౌళిక సదుపాయాలు కల్పించకుండానే వెయ్యి, రెండువేలు గజాలను ప్లాట్స్ రూపంలో విక్రయించారని, మొన్నటి వరకూ కలెక్టర్ గా పనిచేసిన మల్లిఖార్జున సహకారంతో విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ,జి.వి లు నిబంధనలకు విరుద్ధంగా ఈ భూమి ఆధారంగా 500 కోట్ల వ్యాపారం చేశారని పేర్కొన్నారు.

**అనాథల పేరిట కేటాయింపు... చేస్తున్నది రియల్ ఎస్టేట్ వ్యాపారం**

హయగ్రీవ సంస్థ వారు ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని ఏ ఉద్దేశంతో కేటాయించారో దానిని విస్మరించి రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కొరకు ఉపయోగించారని తెలిపారు. దీనిపైన విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున మొదట్లో విశాఖపట్నం జిల్లా ఎండాడ గ్రామం సర్వే నంబర్ 92/3 లో 12.50 ఎకరాల భూమిని వెనకకు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనకు లేఖ (ఆర్ సీ నెంబర్. 3037/2006. E2 తేదీ 30-01-2022 ) రాశారని గుర్తుచేశారు.

**హైకోర్టులో కేసు పెండింగ్**

ఆ తర్వాత ఇదే అంశం పైన తాను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం ( డబ్ల్యూపీ నెంబర్ : 160 ఆఫ్ 2022 తేదీన 12-10-2022) దాఖలు చేశారని గుర్తుచేశారు. ఈ ప్రజా ప్రయోజన వాజ్యం కోర్టు లో విచారణ జరుగుచున్న సమయంలోనే ఈ గృహ నిర్మాణా ప్రాజెక్ట్ కు స్థానిక మహావిశాఖనగరపాలకసం నుండి నిబంధనలు విరుద్ధంగా అనుమతులుఇచ్చారని, వైసీపీ నేత, విశాఖ మాజీ ఎంపీ ఎం వీ వీ సత్యనారాయణ, మరో నేత జి. వెంకేటేశ్వర రావు,గద్దే బ్రహ్మాజీ అనే ముగ్గురు వ్యక్తులు 2008లో భూకేటాయింపులు చేసుకొన్న హయిగ్రీవ జగదీశ్వరుడుతో భవన నిర్మాణాల ఒప్పదం చేసుకుందా మని ఖాళీ తెల్ల కాగితతాల మీద సంతకాలు తీసుకొని మోసం చేసారని ఇప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు.

**పేదలకు,వృద్ధులకు గజం భూమి కూడా ఇవ్వలేదు**

ప్రభుత్వం నుంచి పేదలకు, వృద్ధులకు సేవలందిస్తామంటూ కారు చౌకగా భూమి తీసుకొని ప్రాజెక్టు పూర్తి చేయకుండా అక్రమ వ్యాపార లావాదేవీలు జరిపడం ద్వారా హయగ్రీవ ఫార్మ్స్ అండ్ డెవలపర్స్ సంస్థ ప్రాజెక్టు ఆశయాలను తీర్చడంలో విఫలమైనందున ప్రభుత్వ నిబంధనలు, షరతుల ప్రకారం భూ కేటాయింపులను రద్దు చేయాలని కోరారు.అనాధ, వృద్ధ ఆశ్రమాలు, వయోవృద్ధుల గృహ నిర్మాణాల ప్రాజెక్టును పక్కదోవ పట్టించి సుమారుగా రూ.500 కోట్ల విలువైన భూముల్లో అక్రమ ఆర్థిక భూ లావాదేవీలు జరపడం తదుపరి అంశాలు పరిగణనలోకి తీసుకుని హయగ్రీవ సంస్థ కు కేటాయించిన ఎండాడ సర్వే నెంబర్ 92/ 3 లోని 12.50 ఎకరాల భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.గత 2022 డిసెంబర్ 27 వ తేదీన ఈ విషయం పై జిల్లా కలెక్టర్ కార్యలయంలో లిఖితపూర్వకంగా స్పందనలో ఫిర్యాదు చేయడం జరిగిందని ,ఫిర్యాదు పై చర్యలు తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణ పనులకు అవకాశం కల్పించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేవారు. పనులను ఆపి స్థలాన్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని మూర్తి యాదవ్ కోరారు.

# బాదంతో థైరాయిడ్ వస్తుందా ?



డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచివి. డ్రై ఫ్రూట్స్ పేరు వినగానే గుర్తొచ్చేది బాదం. అయితే బాదం అందరికీ మంచిది కాదంటున్నారు.

బాదంలో ఫైబర్, ప్రోటీన్, విటమిన్ ఇ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. క్రమం తప్పకుండా తీసుకుంటే ఎముకలకు పటిష్ఠత, బరువు అదుపులో ఉండటం, మానసికంగా సమతుల్యత, గుండె జబ్బులు, కేన్సర్ నియంత్రణలో ఉంటాయి. అందుకే మెరుగైన ఆరోగ్యం కోసం బాదం తీసుకోవాలని చెబుతారు.

అయితే బాదం ఆరోగ్యానికి ఎంత మంచిదైనాసరే మితిమీరి తీసుకుంటే మాత్రం చాలా సమస్యలు తలెత్తుతాయం టున్నారు.

**బాదంతో దుష్పరిణామాలు:** బాదం పరిమితికి మించి అధికంగా తీసుకుంటే మినరల్స్, న్యూట్రియంట్స్ పరిమితి పెరిగి వాంతులు రావడం, కడుపులో అసౌకర్యం, విరేచనాలు, పేగు అనారోగ్యం వంటి జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అందుకే మితంగా తీసుకోవడం మంచిది. నట్స్ అలర్జీ ఉన్నవారు బాదం పాలు తీసుకోకపోవడమే మంచిది. లాక్టోస్ అలర్జీ ఉన్నవారు కూడా బాదం పాలకు దూరంగా ఉంటే మంచిది. ఆవుపాలలో కంటే బాదం పాలలో చక్కెర స్థాయి ఎక్కువగా ఉంటుంది. అందుకే డయాబెటిస్ సమస్యతో బాధపడేవారు బాదం తక్కువ తీసుకోవాలి.

**బాదంతో థైరాయిడ్ వస్తుందా :** బాదం పాలను గోయిట్రోజెనిక్ ఆహారంగా పరిగణిస్తారు. అంటే థైరాయిడ్ సమస్యకు బాదం పాలు కారణమవుతాయి. బాదం పాలను పరిమితికి మించి తీసుకుంటే థైరాయిడ్‌కు హాని కల్గించే రసాయనాలు విడుదలయ్యేందుకు కారణమ వుతాయి. బాదంపాలను కొంతమంది అవగాహన లేక తల్లిపాలకు ప్రత్యామ్నాయంగా భావిస్తుంటారు. కానీ బాదం పాలు పిల్లలకు అంత మేలు చేసేది కానే కాదు.

# పాలలో ఈ గింజలు కలిపి తాగితే ...

పాలు తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచింది. పాలలోని పోషకాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే పాలను అవిసె గింజలతో కలిపి తీసుకుంటే ఆరోగ్యానికి రెట్టింపు ప్రయోజనం చేకూరుతుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. అవిసె గింజల్లో ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, కొవ్వులు ఉన్నాయి. అవిసె గింజలో కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా ఉన్నాయి. అయితే అవిసె గింజలను పాలలో కలిపి తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.



**ఎలా తాగాలి:** పాలలో ఒక చెంచా అవిసె గింజలు వేసి ఉడికించాలి. బాగా మరిగిన తర్వాత పాలలో అవిసె గింజల గుణాలు మరింత పెరుగుతాయి. అనంతరం గింజలను వడపోసి వేరు చేసి పాలు తాగొచ్చు. లేదా అలానే వాటిని తినొచ్చు. అవిసె గింజలకు బదులుగా దాని పొడిని కూడా కలపుకుని తాగవచ్చు. ఈ పాలను రాత్రి వేళ పడుకునే ముందు తీసుకుంటే శరీరానికి చాలామంచిది.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది:** ఫ్లాక్స్ సీడ్‌లో ఫైబర్ గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉంటుంది. అవిసె గింజలను పాలలో మరిగించి తాగితే జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అవిసె గింజలు ప్రేగులకు చాలా మేలు చేస్తాయి. దీంతో ఉదర సంబంధిత సమస్యలకు కూడా దూరమవుతాయి.

**చక్కెర నియంత్రణ:** అవిసె గింజలు మధుమేహ బాధితులకు చాలా మేలు చేస్తాయి. అవిసె గింజలను పాలలో మరిగించి రోజూ తాగితే ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. ఇలా తాగడం వల్ల షుగర్ అదుపులో ఉంటుంది.

**బరువు తగ్గుతారు:** అవిసె గింజల్లో ఉండే పీచు బరువును నియంత్రించడంలో సహాయ పడుతుంది. మీరు అధిక బరువు ఉన్నట్లయితే.. ప్రతిరోజూ అవిసె గింజలను తినవచ్చు. అవిసె గింజలు-పాలు రోజంతా శక్తితో ఉంచుతాయి. ఇంకా కొవ్వును కరిగించి బరువును తగ్గించడంలో సహాయపడతాయి.

**నొప్పి నుంచి ఉపశమనం:** అవిసె గింజలు-పాలు రెండింటిలో కాల్షియం, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అవిసె గింజలను పాలలో మరిగించి తీసుకుంటే కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వీటిని రోజూ తీసుకోవడం వల్ల ఎముకలు, కండరాలు దృఢంగా మారుతాయి.

**హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది:** యాంటీఆక్సిడెంట్లు - ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు అవిసె గింజలలో ఉన్నాయి. ఇవి గుండెకు మేలు చేస్తాయి. అవిసె గింజలు- పాలు తీసుకోవడం వల్ల గుండెకు సంబంధించిన అనేక సమస్యలు దూరమవుతాయి.

# రోజూ అందంగా, మెరుస్తూ కన్పించాలంటే..



ఆరోగ్యం ఎంత ముఖ్యమో చర్మ సంరక్షణ కూడా అంతే అవసరం. ఉదయం లేవగానే ముఖ సంరక్షణ ఉంటే రోజంతా హాయిగా ప్రశాంతంగా ఉంటుంది.

ఉదయం బ్రేక్‌ఫాస్ట్ ఎప్పుడూ హెల్తీగా ఉండాలి. అలా ఉంటేనే రోజంతా మెరుగైన ఆరోగ్యంతో పాటు ఫిట్‌నెస్ ఉంటుంది. ఆరోగ్యంపై ఎలా శ్రద్ధ పెడతామో అలానే చర్మ సంరక్షణ కూడా ఉండాలి. ఉదయం లేవగానే ముఖ సంరక్షణ ఉంటే రోజంతా ఫ్రెష్‌గా, అందంగా కన్పిస్తారు. రోజూ ఎంత బిజీగా ఉన్నా..ఓ 10 నిమిషాలు మీ ముఖ సంరక్షణ లేదా ముఖ అందం కోసం కేటాయించాలి. మీ ముఖానికి రోజూ ఆ పదార్థంరాస్తే రోజంతా హైడ్రేట్‌గా ఉంటుంది. స్కిన్ కేర్ ఎలా ఉండాలి,

ఉదయం లేవగానే ముందుగా మీ ముఖాన్ని క్లీన్సర్ సహాయం తో క్లీన్ చేయాలి. దీనివల్ల ముఖంపై పేరుకున్న వ్యర్థాలు, డెడ్ స్కిన్, ధూళి తొలగి పోతాయి. దాంతో పాటు ఫ్రెష్‌నెస్ కలుగుతుంది. మీ స్కిన్‌ను బట్టి క్లీన్సర్ ఎంచుకోవాలి. మీ స్కిన్ సెన్సిటివ్ అయితే క్యామిల్ ఫ్రీ క్లీన్సర్ మంచిది. స్కిన్ ఆయిలీ అయితే ఆయిల్ ఫ్రీ క్లీన్సర్ వాడాలి. ఉదయం లేవగానే క్లీన్సర్ తప్పకుండా వాడాలి.

పసుపు, చందనం అనేది అద్భుతమైన ఆయుర్వేద ఔషధాలు. ఇవి ముఖానికి తక్షణం నిగారింపు ఇస్తాయి. ముఖానికి గ్లో వచ్చేందుకు పసుపు, చందనం ఫేస్‌ప్యాక్ అప్లై చేస్తుంటారు. దీనికోసం 2 చెంచాల చందనం పౌడర్ తీసుకుని కొద్దిగా పసుపు, గులాబీ ఆకులు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖంపై రాసి 20 నిమిషాలుంచాలి. ఆ తరువాత నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. రోజూ ఇలా చేయడం వల్ల ముఖం మరింత అందంగా, నిగారింపుగా మారుతుంది.

చాలామంది రాత్రివేళ సీరమ్ రాస్తుంటారు. కానీ ఉదయం వేళ కూడా సీరమ్ రాయడం చాలా మంచిది. అవసరం కూడా. ఉదయం వేళల్లో ముఖానికి సీరమ్ రాస్తే చర్మ సురక్షితంగా ఉంటుంది.

# కీళ్ల నొప్పులు పెరుగుతున్నాయా?



యూరిక్ యాసిడ్ ఏర్పడటం అనేది అసహజమైన ఆహారం తీసుకోవడం వల్ల ఈ సమస్య మొదలవుతుంది. ఆహారంలో ప్యూరిన్ ఆహారాలు తీసుకోవడం, అధిక బరువు, మధుమేహ వ్యాధి కారణంగా, మూత్రవిసర్జన మాత్రలు తీసుకోవడం, ఎక్కువ మద్యం సేవించడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరుగుతుంది. శరీరంలో ఉన్న టాక్సిన్స్‌ను మూత్రపిండం తొలగించలేనప్పుడు యూరిక్ యాసిడ్ పెరగడం అనే సమస్య వస్తుంది.

శరీరంలో టాక్సిన్స్ పెరగడం వల్ల కీళ్లలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. శరీరంలో ఈ విషపదార్థాల పరిమాణం ఎక్కువగా ఉన్నప్పుడు, అవి స్ఫటికా ల రూపంలో శరీరంలోని కీళ్లలో చేరి నొప్పిని కలిగిస్తాయి. యూరిక్ యాసి డ్ పెరుగుదల కారణంగా చేతులు, కాళ్ళ కీళ్ళలో నొప్పి మొదలవుతుంది. యూరిక్ యాసిడ్ నియంత్రణలో ఉంటే, ఈ నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.

కొన్ని మూలికలు యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. యూరిక్ యాసిడ్‌ను వేగంగా నియంత్రించే అటువంటి ఆయుర్వేద మూలికలలో గుడుచి లేదా తిప్పతీగ ఒకటి. ఈ మూలికను ఉపయోగించడం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. యూరిక్ యాసిడ్ లక్షణాల నుంచి ఉపశమనం పొందడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్‌ను నియంత్రించ డంలో తిప్పతీగ వినియోగం ఎలా ప్రభావవంతంగా ఉంటుందో తెలుసుకుందాం.

**తిప్పతీగ యూరిక్ యాసిడ్‌ని ఎలా నియంత్రిస్తుంది:** తిప్పతీగని గిలోయ్ అని కూడా అంటారు. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఈ హెర్బ్ చాలా ప్రభావవంతంగా పనిచేస్తుందని రుజువు అయ్యింది. బ్లడ్ షుగర్ ని కంట్రోల్ చేయడంతో పాటు యూరిక్ యాసిడ్ ని కంట్రోల్ చేస్తుంది. గుడుచి తీసుకోవడం ద్వారా యూరిక్ యాసిడ్ వేగంగా నియంత్రించబడుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్న గుడుచి యూరిక్ యాసిడ్ లక్షణాలను తగ్గిస్తుంది. దీనిని ఉపయోగించడం ద్వారా, శరీరంలో వాపు, నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**గుడుచి ఎలా తీసుకోవాలి:** యూరిక్ యాసిడ్ నియంత్రణకు గుడుచి ఆకులను ఒక గ్లాసు నీటిలో నానబెట్టండి. ఈ నీళ్లను ఉదయాన్నే సగం వరకు ఉడికించాలి. ఈ నీటిని ఫిల్టర్ చేసి తర్వాత తాగాలి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగడం వల్ల యూరిక్ యాసిడ్ అదుపులో ఉంటుంది.



# గుండెపోటు బారిన యువకులు

బిజీ జీవనశైలితో ఆహారం సరైన సమయానికి తినకపోవడంతోపాటు, నిద్ర కూడా సరిగ్గా పోకపోవడం వల్ల ఎన్నో రోగాల బారిన పడతాం. ఫలితంగా గుండె జబ్బులు కూడా వచ్చే అవకాశం ఉంది. దీంతో వృద్ధులే కాకుండా యువకులు కూడా వీటి బారిన పడుతున్నారు. ఇటీవల గుండెపోటుతో కొందరు ప్రముఖులు మరణించడం మనం వినే ఉంటాం. అందుకే పెద్దవారికే గుండెపోటు వస్తుందన్న అపోహ ఇప్పుడు తొలగిపోయింది. ఏ వయసు వారైనా గుండె జబ్బులతో బాధపడవచ్చు. గుండె జబ్బులకు కొన్ని ప్రమాద కారకాలు ఉన్నాయి, ముఖ్యంగా ఊబకాయం, అధిక రక్తపోటు ఇవి యువతలో వేగంగా పెరుగుతున్నాయి. చెడు జీవనశైలి అలవాట్లు గుండె జబ్బులకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి.

గుండె జబ్బులు కేవలం మూడు కారకాలపై ఆధారపడి ఉంటాయి. అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం. కాబట్టి ఈ మూలకాల నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి ప్రయత్నించడం అవసరం.

**కౌమారంలో:** నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రస్తుతం స్థూలకాయం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా యువతలో ఎక్కువగా ఉన్నాయి. చాలా మంది యువకులు జంక్ ఫుడ్, అధిక నూనెతో చేసిన వాటిని తినడానికి ఇష్టపడుతున్నారు. ఇది వారి ఆరోగ్యానికి చాలా హానికరం.

ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. చిన్న వయస్సులోనే గుండెపోటుతో మరణించే అవకాశాలను పెంచుతోంది.

**గుండె జబ్బులకు దూరంగా ఉండాలంటే:**

**ధూమపానం మానేయండి-** ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే కాదు, గుండెకు కూడా హానికరం. మీరు ధూమపానం చేసే వారైతే, ఈ అలవాటును మానుకోండి.

**మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోండి-** మీరు అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ లేదా ఊబకాయం వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతుంటే, నిపుణులైన వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందండి. తద్వారా గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. అలాగే సమయానికి మందులు వేసుకోవాలి.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. మీ ఆహారంలో గుండె-ఆరోగ్యకరమైన ఆహారాలను మాత్రమే చేర్చండి. ఉదాహరణకు ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, పప్పులు, బీన్స్, గింజలు, తక్కువ కొవ్వు పాల ఉత్పత్తులను ఉపయోగించవచ్చు.

# అన్నవాహికకు బలాన్ని చేకూర్చే ప్రోబయోటిక్ ఆహారాలు



ఆరోగ్య సంరక్షణ అనేది మనం తినే ఆహార పదార్థాలపై ఆధారపడి ఉంటుంది. మంచి జీర్ణక్రియ మరియు ఆరోగ్యం కోసం మనం తినే ఆహారాలపై కొంత శ్రద్ధ వహించాలి. శరీరం యొక్క పనితీరుకు ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ చాలా అవసరం. మానసిక ఆరోగ్యంలో ఆహారాలు పోషించే పాత్ర ఆరోగ్య సంరక్షణ అంతే ముఖ్యమైనది.

ఈ అవయవాలు ఆరోగ్య సంరక్షణ పరంగా ఆహారాన్ని వివిధ పోషకాలుగా విచ్ఛిన్నం చేస్తాయి. మంచి జీర్ణక్రియకు ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా అవసరం. దీనికి సహాయపడే కొన్ని ఆహారాలు ఉన్నాయి.

**పెరుగు:** ఇందులో పెరుగు ముందంజలో ఉంటుంది. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ప్రతి ఒక్కరూ తీసుకోదగినది పెరుగు. కాబట్టి పెరుగును ఉపయోగించడం ద్వారా మీ గట్ ఆరోగ్యం మరియు జీర్ణ సమస్యలలో సహాయపడుతుంది. ఇందులో ప్రొబయోటిక్స్ లాక్టిక్ యాసిడ్ మరియు ప్రోటీన్ బైఫిబోబాక్టీరియా పుష్కలంగా ఉన్నాయి. ఈ రకమైన బ్యాక్టీరియా పాలను పెరుగులోకి పులియబెట్టింది. అంతే కాదు, పెరుగు క్యాల్షియం మరియు ప్రొటీన్లకు మూలం. కాబట్టి ఇది మీ ఆరోగ్యానికి సహాయపడుతుంది. పెరుగు జీర్ణాశయ ఆరోగ్యానికి మంచిది కాబట్టి, మనం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి పెరుగును ఉపయోగించవచ్చు.

క్యాబేజీతో చేసిన ఆహారం ఇది మనకు బాగా తెలిసిన విషయం కాదు. ఎందుకంటే సౌర్‌క్రాట్ క్యాబేజీని పులియబెట్టడం ద్వారా తయారుచేసే ఆహారం. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు ప్రొబయోటిక్స్ పెరుగుదలకు సహాయపడుతుంది. ఈ ఆహారం నిస్సందేహంగా మెరుగైన జీర్ణక్రియ మరియు ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. తరచుగా, మొదట మీ గౌట్‌లోని బ్యాక్టీరియా ఎల్లప్పుడూ గౌట్ ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిన అవసరం లేదు. ఈ ఆహారం గౌట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది మరియు లైనింగ్‌ను కాపాడుతుంది.

**సోయాబీన్ ఆహారాలు** సోయాబీన్స్‌తో తయారు చేసిన ఆహారాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనిని మిసో అంటారు. ఇది ఒక సూప్. మీరు ఒక టేబుల్ స్పూన్ మిసో పేస్ట్‌ని కొంచెం నీటితో కలపడం ద్వారా మిసో సూప్ తయారు చేయవచ్చు. మిసో పేస్ట్ తెలుపు, పసుపు మరియు ఎరుపు వంటి వివిధ రంగులలో వస్తుంది. ఇది మీలో ప్రొబయోటిక్ ఉత్పత్తి మరియు ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఇది తాపజనక ప్రేగు వ్యాధి మరియు ఇతర జీర్ణ వ్యవస్థ సమస్యల ప్రమాదాన్ని తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

ఊరగాయలలో ప్రొబయోటిక్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది మీ ఆరోగ్యానికి చాలా సహాయపడుతుంది. అయితే పచ్చిమిర్చి ఎక్కువగా తినడం మంచిది కాదన్నది నిజం. కానీ వెనిగర్ తో ఇటువంటి ఆహారాలు ప్రొబయోటిక్స్ యొక్క ప్రయోజనాలను పెంచుతాయి. కానీ ఆహారంలో పచ్చళ్లను చేర్చుకోవడం వల్ల తరచుగా ఆరోగ్యకరమైన గౌట్ బ్యాక్టీరియా ఫీడ్ అవుతుంది. ఇది మలబద్ధకం మరియు అతిసారం యొక్క మీ లక్షణాలను తగ్గించడంలో సహాయ పడుతుంది. ఇది కాకుండా, పులియబెట్టిన ఆహారాలకు దూరంగా ఉండటం చాలా అవసరం. ఆహారంలో పాలు మరియు ఇతర పులియబెట్టిన ఆహారాలను క్రమం తప్పకుండా చేర్చడం ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థ మరియు ప్రేగుల ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

# ఉదయం అల్పాహారంగా తినకూడని 5 ఆహార పదార్థాలు



మెరుగైన ఆరోగ్యం అనేది చాలా అవసరం. ఆరోగ్యంగా ఉండాలంటే తినే ఆహార పదార్థాలు, జీవనశైలి రెండూ బాగుండాలి. ఏ ఒక్కటి చెడినా అనారోగ్యం వెంటాడుతుంది. ముఖ్యంగా కొన్ని రకాల ఆహార పదార్థాల్ని ఉదయం వేళ తీసుకోకూడదు. లేకపోతే ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

ప్రతిరోజూ ఆరోగ్యం లేదా ఫిట్నెస్ అనేది ఉదయం తీసుకునే ఆహారంతోనే ప్రారంభమౌతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ బాగుంటే అన్నీ బాగుంటాయి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహార పదార్థాల్ని ఉదయం వేళల్లో తీసుకోకూడదు. ఉదయం కడుపు ఖాళీగా ఉంటున్నందున. ఆ పరిస్థితుల్లో ఏది తిన్నా సరే నేరుగా కడుపు లోపలి భాగాలపై పడుతుంది. ఫలితంగా కడుపులో మంట, కడుపు నొప్పి, ఛాతీలో మంట, అజీర్ణం వంటి సమస్యలు ఎదురౌతాయి. ఉదయం వేళ ఏం తినకూడదో చూద్దాం.

ఉదయం వేళల్లో మసాలా లేదా ఫ్రైడ్ పదార్థాలు తినకూడదు. దీంతో కడుపులో మంట, అజీర్తి వంటి సమస్యలు తలెత్తుతాయి. అంతేకాకుండా కడుపు లేదా ఛాతీ బరువుగా అన్పించి ఇబ్బంది కలుగుతుంది. ఫైబర్ పదార్థాలు కడుపుకి మంచివే. కానీ ఎక్కువ మోతాదులో తీసుకుంటే మాత్రం నష్టం చేకూరుస్తాయి. ఫలితంగా కడుపులో నొప్పి, కడుపు పట్టేయడం వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే పరిమిత మోతాదులోనే ఫైబర్ పదార్థాలు తీసుకోవాలి.

ప్రతిరోజూ ఉదయం లేవగానే కొంతమందికి కాఫీ లేదా టీ తాగుతుంటారు. కానీ దీనివల్ల శరీరానికి నష్టం కలుగుతుంది. ఛాతీలో మంట, డీహైడ్రేషన్ వంటి సమస్య లు ఎదురవుతాయి. ఉదయం పరగడుపున నీళ్లు తాగడం చాలా మంచిది. కానీ చల్లని నీల్లు అస్సలు తాగకూడదు. దీనివల్ల జీర్ణ సమస్యలు ఎదురై ఏం తిన్నా సరే కడుపులో అజీర్ణం మొదలవుతుంది.

ఉదయం పరగడుపున అల్కహాల్ తీసుకోవడం పూర్తిగా ప్రమాదకరం. ఇది నేరుగా మీ లివర్‌పై ప్రభావం చూపిస్తుంది. మీ రక్తంలో ఆల్కహాల్ వేగంగా వ్యాపిస్తుంది. పైన సూచించినవన్నీ కేవలం సురక్షితంగా ఉండేందుకు మాత్రమే.

# జూలై 20వ తారీఖు గిరి ప్రదక్షిణ, తగిన ఏర్పాట్లు



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో జూలై 20 న జరిగే గిరిప్రదక్షిణ విజయవంతం చేయాలని ఈవో శ్రీనివాసమూర్తి పిలుపునిచ్చారు.

స్వామివారి సింహగిరి ప్రదక్షణ కు లక్షలాది మంది భక్తుల తరలి వచ్చే అవకాశం ఉన్నందున. . ఈ నేపథ్యంలోనే భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలకు సంబంధించి సోమవారము అర్చక స్వాములు ఆలయం అధికారులతో ఈ ఒ కార్యాలయంలో, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఈఓ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులు గిరిప్రదక్షిణ కు హాజరయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.. సింహగిరి ప్రదక్షిణ 32 కిలోమీటర్ల పొడవునా కాలినడకన నగర మంతాజరగనున్నందున సంబంధిత అన్ని విభాగాలు ఈ ఉత్సవము లో భాగస్వాములు చేసే విధంగా లెటర్స్ వ్రాయాలని తెలియ చేసారు.. ప్రధానంగా జీవీఎంసీ, పోలీస్, వైద్య విభాగం, తో పాటు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ప్రతి ఒక్కరూ తమ వంతు చేయూతను అందుచే విధముగా చర్యలు తీసుకోవాలని ఎక్జిక్యూటివ్ ఇంజినీర్శ్రీనివాసరాజు రాంబాబు లకు తెలియు చేశారు.

20 తేదిన మధ్యాహ్నం 4॥ గంటలకు కొండ దిగువన దేవస్థానం తొలి పాంచాల వద్ద స్వామి పుష్పరథం ప్రారంభమవుతుందన్నారు ...సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల కోసం కొండ చుట్టూ 30 స్టాల్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలయ ఈవో తెలిపారు.. వీటితో పాటు వివిధ ప్రాంతాల్లోసుమారు 275 మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

పారిశుద్ధ్యానికి సంబంధించి జీవీఎంసీ సహకారం తీసుకుంటున్నామన్నారు.. విద్యుత్ దీపాలు, మంచినీటి సదుపాయంకు సంబంధించి కూడా సంబంధిత జివిఎంసి అధికారులతో చర్చలు జరుపుతున్నామన్నారు..భక్తులకు కల్పించాల్సిన మెరుగైన ఏర్పాట్లకు సంబంధించి వివిధ డిపార్ట్మెంట్ల వారిచే. ప్రత్యేక సమావేశం జరుగుతుందనీ ఈఓ తెలిపారు... ఈ సమావేశంలో స్థానాచార్యులు ప్రధాన పురోహితులు అర్చక స్వాములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారులు పర్యవేక్షణ అధికారులు డి ఈ లు ఏ ఈ లు, పాల్గొన్నారు ఏర్పాట్లుపై పూర్తి స్థాయిలో శాసనసభ్యులు కలెక్టర్ వివిధ విభాగాల అధికారులతో సమన్వయ సమావేశంలో చర్చిస్తామన్నారు..

అనంతరం ట్రాఫిక్ విభాగం పోలీసులు,అధికారులు, కలిసి 32 కిలోమీటర్ల రహదారిని పరిశీలిస్తామన్నారు.

గిరి ప్రదర్శన సందర్భంగా జూలై నెల 20.21 తేదీ ల్లో అన్ని ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు ఆలయ స్థానాచార్యులు టీపీ రాజగోపాల్ తెలిపారు.. ఎటువంటి సేవలు భక్తులు కు లభించవన్నారు.

20 తేదిన న సింహగిరి కి వచ్చే భక్తులకు రాత్రి 10 గంటల వరకు దర్శనము ఇస్తామని అన్నారు....21 న సాయంత్రం 4 గం వరకు దర్శనాలు లభిస్తాయన్నారు...కొండ దిగువన తొలి పావంచ నుంచి ప్రారంభమైన గిరిప్రదక్షిణ ఉత్సవం పాతఅడవివరం,ముడసర్లోవ,హనుమంతవాక,జోడుగుల్ల పాలెం ప్రాంతాల మీదుగా సింహాచలం చేరుకుంటుందని తెలియజేశారు గిరిప్రదక్షిణ ఏర్పాట్లు కు సంబంధించిన వివరాలను ..పోలీస్ విభాగానికి చెందిన క్రైమ్,ట్రాఫిక్ ఎసిపి లు కంచరపాలెం, గోపాలపట్నం సి ఐ లు ఇతర ఉన్నతాధికారులు, ఇతర విభాగాల అధికారులతో త్వరలోనే సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని తెలిపారు, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు రాంబాబు సహాయ కార్య నిర్వహణ అధికారులు రమణమూర్తి. ఆనంద్ కుమార్ .రాజేంద్ర కుమార్ నరసింగరావు పర్యవేక్షణాధి కారులు పిల్లా శ్రీనివాసరావు రాజ్యలక్ష్మి కనకరాజు సునీల్ విక్రం డి ఈ.. హరి నాగేశ్వరావు ఏ ఈ తాతాజీ. సూర్యారావు గోవర్ధన్ బాబ్జి సిసి ముగ్గు వరహాల రావు పిఆర్ఓ. నాయుడు సిబ్బంది హాజరయ్యారు.

# "బహు బుద్ధి బలి పవన్"

అంగ బలం అర్ధ బలం కన్నా ఆత్మ బలం మిన్న అప్పుడే దైవ బలం తోడౌతుంది.

ఇలాంటి బలం నేడు పవన్ కు పుష్కలం.శుష్క వాగ్దానాలకు చోటివ్వకుండా గత దశాబ్ద కాలంగా పోరాటం చేస్తూ తానేమిటో చాటి, నిరూపించాడు, కూటమి తో జట్టు కట్టి మరీ.

నిన్నటి దాకా రీల్ హీరో అన్న వాళ్ళ నోర్లు కట్టిరియల్ హీరోగా నిలిచి ఉప ముఖ్యమంత్రి పదవినలంకరించాడు. అందరి మన్ననలు చూరగొన్నాడు.

చాలా మంది చాలా రకాలుగా నిరాశ పరచినా, పట్టుదలతో, మొక్కవోని దీక్షతో, నమ్మకంతో ఆత్మ బలం తోడై అనుకున్నది సాధించాడు.

రాజకీయాలకే కొత్త ఒరవడి సృష్టించాడు,ఎక్కడా రాజీపడకుండ. రెండు చోట్ల ఓడినా నిరాశకు లోను కాలేదు.

ఓటమిలు గెలుపుకు సోపానాలు అన్న ప్రగాఢ నమ్మకం తో ముందుకి సాగి సఫలీకృతుడయ్యాడు, అందరికీ ఆదర్శ ప్రియుడయ్యాడు పవన సుతుడు పరాక్రమశాలి గా నిలిచాడు.

విమర్శలను తట్టుకుని వివేకంతో తిప్పి కొట్టాడు. అడ్డ దారులకు చోటివ్వలేదు.

నమో లాంటి వారికి తన రాజకీయ పరిజ్ఞానం ఏమిటన్నది చవి చూపించాడు. చంద్రబాబులో ఆత్మ స్థైర్యాన్ని నింపి ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్నాడు, తన స్నేహ హస్తాన్ని అందించాడు, స్థిత ప్రజ్ఞతను చాటాడు.

సుపరిపాలన కోసం పరితపించాడు, పైశాచిక శక్తులను తన యుక్తి తో తరిమి కొట్టాడు, అసాధ్యాలను సుసాధ్యం చేసాడు చరిత్రలో నిలిచాడు.

నేడు ఇలాంటి వారి కోసమే ప్రజానీకం ఎదురు చూస్తున్నారు. రాజకీయాలకు అర్హులు అవసరం పవన్ కళ్యాణ్ లాంటి వారే. వారిని ప్రోత్సహించడం ప్రతీ పౌరుని కర్తవ్యం.



డా. నండూరి రామక్రిష్ణ

## జిల్లా ఎస్పీకి స్టాపర్ బోర్డ్స్ ను అందజేసిన రామ్ కో సిమెంట్స్ ప్రతినిధులు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పోలీసులకు రాంకో సిమెంట్స్ లిమిటెడ్ కంపెనీ, ఏ.ఎస్ పేట గ్రామం, కసింకోట మండలం, రామ్ కో కంపెనీ యాజమాన్యం సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా సుమారు రూ.9 లక్షలు విలువైన 125 స్టాపర్ బోర్డులను రాంకో సిమెంట్స్ కంపెనీ ప్రతినిధులు జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే, స్టేట్ హైవే లలో రోడ్డు ప్రమాదాలు తరచూ సంభవించే (బ్లాక్ స్పాట్స్) వద్ద స్టాపర్ బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని, అలాగే ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయవచ్చని, కంపెనీ యాజమాన్యం ట్రాఫిక్ భద్రతను దృష్టిలో పెట్టుకుని జిల్లా పోలీసులకు అందజేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్. అప్పలరాజు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, రాంకో సిమెంట్స్ కంపెనీ ప్లాంట్ యూనిట్ హెడ్ పి.వీర పాండ్యన్, అడ్మిన్ హెడ్ ఎం.కళాధర్ రావు , హెచ్.ఆర్ ఎం.యువరాజు, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు, అనకాపల్లి రూరల్ సీఐ ధనుంజయరావు, కసింకోట ఇన్స్పెక్టర్ వినోద్ బాబు, అనకాపల్లి రూరల్ ఎస్సై తేజేశ్వరరావు లు పాల్గొన్నారు.

# తప్పిన పెను ప్రమాదం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్ఎడి కాకాని నగర్ కూడలిలో ఐరెన్ భీమ్ లో లోడుతో వెళ్తున్న ట్రైలర్ లారీ అదుపు తప్పిన విద్యుత్ స్తంభాన్ని సిగ్నల్ లైటు ను డి కొట్టి సాకేతపురం వైపు వెళ్లే కార్నర్లో డివైడర్ల పైకి దూసుకుపోయి పక్కకు జారిపోవడం తో అదృష్టవశాత్తు పెను ప్రమాదం తప్పింది. ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మర్రిపాలెం రైల్వే యార్డ్ నుంచి గాజువాక దరి ఆటోనగర్ కు ఐరెన్ భీమ్ లో లోడుతో వెళు తున్న ట్రైలర్ లారీ కాకాని నగర్ కూడలికి వచ్చేసరికి ముందు వెళ్తున్న వాహనాలును తప్పించబోయి సాకేతపురం వైపు వెళ్లే కార్నర్లో కి జారిపోయింది ట్రైలర్ వెనక భాగంలో అధికలోడు ఉండడంతో లారీ అక్కడితో ఆగిపోయింది. లేదనుకుంటే ఎదురుగా ఉన్న టిఫిన్ సెంటర్లోకి వెళ్లి ఉండేదని ప్రాణం నష్టం ఆస్తి నష్టం జరిగేదని స్థానికులు తెలిపారు.

# అనకాపల్లిలో ఎమ్మెల్యే కొణతాల సుడిగాలి పర్యటన






**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాజీ మంత్రివర్యులు. స్థానిక శాసనసభ్యులు. కొణతాల రామకృష్ణ అనకాపల్లి పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. ఇందులో భాగంగా అనకాపల్లి పురపాలక సంఘంలో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. తక్షణం యాడ్ ను ఇక్కడ నుండి షిఫ్ట్ చేయ వలసిందిగా మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అసంపూర్తిగా ఉండిపోయినటువంటి పెరుగుల బజార్ నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు ఉన్న రోడ్డును పరిశీలించారు. తక్షణం రోడ్డును నిర్మించాలని దానికి కావాల్సిన నిధులను సమకూరుస్తామని తెలియజేశారు. మరియు బిల్డింగులు పోయిన బాధితులకు తక్షణం టిడిఆర్స్ ఇవ్వాలని దానికి కావలసినటువంటి ఏర్పాట్లు చూడమని కమిషనర్ ను ఆదేశించారు.

అక్కడ నుండే విశాఖపట్నం జీవీఎంసీ కమిషనర్ తో ఫోన్లో సంప్రదించి పైన తెలిపిన వర్కులపై సమాచారం అడిగి తెలుసుకున్నారు మరియు 2004లో తాను మంత్రిగా ఉండగా నిర్మాణం చేసినటువంటి కాలువల లైనింగ్ పనులను పరిశీలించి వాటిని సిల్టు తీయించి శుభ్రముగా ఉంచాలని అలాగే రైతులకు నీరు పారడానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

అలాగే పట్టణంలో ఉన్న మురికి కాలువ అన్నిట్లోనూ వర్షాకాలం దృష్ట్యా ముందుగానే కాలువలో పేరుకుపోయిన సిల్ట్ మరియు వ్యర్థ పదార్థాలను తొలగించి పట్టణాన్ని పరిశు భ్రంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే విజయనగరం రోడ్డు లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అక్కడున్న రైల్వే బ్రిడ్జి రిపేర్లు చేయించి దాన్ని పరిశుభ్రపరిచి ఆ మట్టి చెత్త చెదారం అంతా తొలగించాలని ఆదేశించారు, అలాగే పట్టణంలో కావలసినటువంటి పలు మౌలిక వసతులు. రోడ్ల నిర్మాణాలు. మంచినీటి ఇబ్బందులు .శానిటేషన్ పై పలు సూచనలు చేసి ఉన్నారు. అనకాపల్లి నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి కావలసిన ఏర్పాట్లు చూడాలని దానికి కావాల్సిన నిధులు సమకూరుస్తామని అధికారులకు హామీ ఇచ్చారు. రూరల్ ప్రాంతంలో కూడా తనదైన శైలిలో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మన అనకాపల్లికి మంచి రోజులు వచ్చాయని కొణతాల పర్యటనను చూసిన స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు..

## రాష్ట్రంలో కాంగ్రెస్ కి పూర్వ వైభవం దిశగా కేంద్ర నాయకత్వం అడుగులు వేస్తోంది : ప్రియాంక దండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి గెలిచిన కాంగ్రెస్ ఎంపీలు కేంద్రంలో యుపిఎ సర్కార్ ఏర్పాటుకి కీలక పాత్ర పోషించారని, 2014 లో అధికారం కోల్పోయిన తరువాత బలహీన పడిన కాంగ్రెస్ మళ్లీ తిరిగి రాహుల్ గాంధీ నాయకత్వంలో ఒక శక్తిగా అవతరించిందని, భారత్ జోడో యాత్రతో బీజేపీ పీటన్ని రాహుల్ గాంధీ కదిలిచ్చారని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక దండి అన్నారు. మోదీ చెప్పినట్టు బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాని మార్చి కార్పొరేట్లకు ఉపయోగపడే విధంగా రూపొందించే వాడని ,దేశాన్ని పెద్ద ప్రమాదం నుండి రాహుల్ గాంధీ కాపాడాడని, కేంద్రంలో బీజేపీకి సొంతంగా మెజారిటీ రాకపోవడంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణకు తెరపడినట్టే రాహుల్ గాంధీ వల్ల దేశానికే కాదు రాష్ట్రానికి కూడ మేలు జరిగిందని,ఇంక పార్లమెంట్ లో రాహుల్ గాంధీని ఎదురుకోవడం మోదీకి అంత తేలిక కాదని,ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ఎన్ డి ఎ సంకీర్ణ సర్కార్ ఎంత కాలం కొనసాగుతుందో తెలిదని, బీజేపీ మీద దేశ ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని, వచ్చే సంవత్సరం జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు బీజేపీతో ఉంటే ఒడిస్తారని తెలిస్తే ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఎన్ డి ఎ కూటమికి పొత్తు ఉపసంహరించుకునే అవకాశం ఉందని, అప్పుడు సంకీర్ణ సర్కార్ ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయని ఆమె జోష్యం చెప్పారు.ప్రత్యేక హోదా, విభజన హామీల విషయంలో ఆంధ్రప్రదేశ్ కి అన్యాయం చేసిన మోదీ సర్కార్ తో రాష్ట్రంలో అన్ని పార్టీలు అంటకాగుతునాయని, కాంగ్రెస్ మాత్రమే ఆంధ్రప్రదేశ్ కి ఆశకిరణం, ఈ ఎన్నికలలో గోర పరాజయం పాలైన వైసీపీ కోలుకోవడం కష్టం, కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ సర్కార్ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ని బలోపేతం చేస్తే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుంది, కాంగ్రెస్ ప్రభుత్వం మన ప్రత్యేక హోదాతో పాటు రాష్ట్రానికి ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తుందని ప్రియాంక అన్నారు.

త్వరలో కాంగ్రెస్ అధిష్టానం ఆంధ్రప్రదేశ్ లో పార్టీ బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారించబోతోందని అని ప్రియాంక తెలిపారు, వచ్చే ఎన్నికల రాష్ట్రంలో 15 కి పైగా పార్లమెంట్ సీట్లు గెలిచేలా అధిష్టానం ప్రణాళిక చేస్తునట్టు ఆమె తెలిపారు.

# వైసిపి జిల్లా కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కొత్తూరు నర్సింగరావుపేటలో ఆనాటి శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ కాపు సామాజిక భవనానికి రెండు ఎకరాల భూమి కేటాయించారని, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసీపీ జిల్లా కార్యాలయం స్థలం కేటాయిస్తున్నామని ఆనాటి మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రకటన చేసిన వెంటనే కాపు సామాజిక నాయకులు కార్యకర్తలు ప్రజలు నిరసన తెలిపారని, అయినప్పటికీ మంత్రి అధికార దుర్వినియోగం చేస్తూ టౌన్ ప్లానింగ్ అనుమతులు తీసుకోకుండా జీవీఎంసీ నిధులతో నిర్మాణాలు చేశారని దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మంగళవారం ఉదయం కాపు సామాజిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని వైసీపీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు 84వ వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలాబాబు మాట్లాడుతూ ఈ భవనం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే అక్రమ నిర్మాణాలను నిలిపివేసి గత ప్రభుత్వంలో మంజూరు చేసిన కాపు సామాజిక భవనం నకు స్వాధీనం చేయాలని దీనికి నిధులు మంజూరు చేసిన జీవీఎంసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని, జీవీఎంసీ జోనల్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారిపై శాఖా పరంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు సిరిసిపల్లి సన్యాసిరావు మాజీ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ సిహెచ్ దుర్గాప్రసాద్ జనసేన నాయకులు ఈత గోపి జాజిమొగుల అప్పలరాజు, గొల్లవిల్లి రాజు కొరెడ్ల కుమార్, కసిరెడ్డి అప్పలకొండ చూచు కొండ రమణ, కసిరెడ్డి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను సత్కరించిన మంత్రి కొండపల్లి



**విజయనగరం:** బదిలీ పై వెళ్తున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ని, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దుశ్శాలువతో సత్కరిం చారు. ఆమెకు పూలగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. జిల్లాలో సమర్థవంతమైన సేవలు అందించారని కొనియాడారు. మంగళవారం ఉదయం కలెక్టర్ చాంబర్లో ఈ కార్యక్రమం జరిగింది.

# జీవో నెంబర్.3 పున్నరుద్దరణకు సంబంధిత శాఖతో మాట్లాడి పరిష్కారం చేద్దామని కిడారికి మంత్రి నారా లోకేష్ హామీ



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మాజీ గిరిజన శాఖ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కలిసి గిరిజన ప్రాంతంలో జిఓ నెంబర్.3 పున్నరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 1986 సంవత్సరం నుండి 275 జిఓ ద్వారా ఆదివాసి నిరుద్యోగులకు ఉపాధ్యాయ పోస్టులు గిరిజన డిఎస్సి మరియు గిరిజన మహిళా అంట్రైనెడ్ డీఎస్సి ద్వారా 100% ఉపాధ్యాయ పోస్టులు నాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 1999 సంవత్సరం వరకు భర్తీ చేశామని 2000 సంవత్సరంలో నాటి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు జీవో నెంబర్.3 ఇచ్చి 100% ఉపాధ్యాయ పోస్టులు ఇస్తూ 100% గిరిజన ఉపాధ్యాయులకు 100% ప్రమోషన్లు ఇచ్చే విధంగా నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కృషి చేశారని గత వైసీపీ జగన్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్.3 రద్దు అయిందని ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని జిఓ నెంబర్.3 పున్నరుద్ధరణ చేసి ఆదివాసుసి ప్రాంతంలో ఉపాధ్యాయ పోస్టులు ఆదివాసులకు 100% పోస్టులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ను కోరగా అన్ని విషయాలు సంబంధిత శాఖతో సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేద్దామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారని హామీ ఇచ్చారని మాజీ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు

## కంచరపాలెం ఎస్‌హెచ్ఓ ప్రసాద్ చొప్పను సత్కరించిన తిలక్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కంచరపాలెం సి ఐ గా చొప్ప ప్రసాద్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన గాజువాక, ఫోర్త్ టౌన్ అనకాపల్లి ట్రాఫిక్ అనకాపల్లె డీసీ ఆర్ బి లతో పార్వతిపురం సీఐ గాను సేవలందించారు. ఇటీవల సిటీవిఆర్ నుండి కంచరపాలెం సి ఐ గా బాధ్యతలు స్వీకరించారు విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరించడంతో పాటు, విధి నిర్వహణలో నిబద్ధత అంకితభావంతో పనిచేసి ఉన్నతాధికారుల ప్రశంసలతో పాటు ప్రజల ఆధారాభిమానాలు కూడా పొందారు. మంగళవారం ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ దక్షిణ భారత విభాగం కోఆర్డినేటర్, సీనియర్ పాత్రికేయులు. ఎం వి ఎస్ జి తిలక్ కలిసి ప్రసాద్ కు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ. ఆయన ఏ స్టేషన్ లో విధులునిర్వహించిన తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రసాద్ ఉద్యోగం తో పాటు సినిమాలలో సంగీత దర్శకుడు గా పరిచయం కావడం విశేషం.

## టిడిపి హయాంలోనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుంది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** టిడిపి హయాంలోనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని శాసనమండలి సభ్యులు డాక్టర్ వేపాడ చిరంజీవిరావు అన్నారు మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన పోయి ప్రజా పాలన వచ్చింది.

టీడీపీ ఏర్పడిన తరువాత ఉపాధ్యాయ విద్య కు ఎంతో ప్రాధాన్యత ఇస్తోంది. టీడీపీ హయాంలో 11 డిఎస్సి తీశారు టిడిపి హయంలో మాత్రమే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు సీఎం గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే డిఎస్సి పై మొదటి సంతకం చేశారు అని తెలిపారు.

నారా లోకేష్ మంత్రి గా బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటి సంతకం డిఎస్సి విధివిధానాలు పై పెట్టారు అని చెప్పారు.

రాష్ట్రంలో నిరుద్యోగులకు మంచి రోజులు వచ్చాయి.

జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను అన్ని విధాలా మోసం చేశారని పేర్కొన్నారు.

జగన్మోహన్ రెడ్డి పాలన సరిగ్గా చేయలేదని వాస్తవాలను ఒప్పుకోవడం లేదు అని అన్నారు.చంద్రబాబు,జగన్ పాలనలకు మధ్య తేడాను ప్రజలు, నిరుద్యోగులు గమనిస్తున్నారు అని చెప్పారు.

నిరుద్యోగులు తరుపున అనేక సమస్యలు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్ళాము అని చెప్పారు మంత్రి లోకేష్ అన్ని అంశాలపైన సానుకూలంగా స్పందించారు. తొందరలో కూటమి ప్రభుత్వం నుంచి జాబ్ క్యేలండర్ వస్తుందని చెప్పారు గ్రూప్ 2 ను రెండు నుంచి మూడు నెలలు వాయిదా వేయమని కోరామని తెలిపారు జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేయలేదు అని ఎద్దేవా చేశారు.

కళాశాలలో అధ్యాపకుల పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

ఉపాధ్యాయులు వైఖరిని మార్చుకొని నాణ్యమైన విద్య ను అందించాలని కోరారు.

ఉపాధ్యాయ బదిలీలలో చంద్రబాబు నాయుడు నూతనంగా కౌన్సిలింగ్ విధానం తీసుకు వచ్చారు అని పేర్కొన్నారు సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాలమరశెట్టి శ్రీనివాసరావు లీగల్ సెల్ అధ్యక్షుడు డి రాజశేఖర్ పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కోర్సులు లా కళాశాలలో పునరుద్ధరించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర యూనివర్సిటీ డాక్టర్ అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన prof కే. సీతామాణిక్యంను హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అభినందించారు.

మంగళవారం ఉదయం తన చాంబర్లో కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి, కార్యవర్గ సభ్యులు ఎస్వీ రమణ పుష్పగుచ్ఛం బహూకరించి అభినందించారు. లా కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ కూడా ప్రిన్సిపాల్ ను అభినందించారు.

హ్యూమన్ రైట్స్ కోర్సులు AU లా కళాశాలలో పునరుద్ధరించాలని, ఈ విషయంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ మార్గదర్శకాలు ఇచ్చేందుకు సహకరించాలని కౌన్సిల్ కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ కు విజ్ఞప్తి చేశారు.

న్యాయ విద్యార్థులకు మానవ హక్కుల తెలిసే విధంగా ఇంటర్నె షిప్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించేందుకు ఎన్ హెచ్ ఆర్ సి కి సిఫారసు చేయాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు. వివిధ హైకోర్టులు ముఖ్యమైనటువంటి కోర్టులలో ఇంటర్నెట్ షిప్ప అమలు చేసేందుకు తాను సాయి శక్తుల కృషిచేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసే రీతిలో కృషి చేస్తానని తెలిపారు.

## శ్రీ కనకమహాలక్ష్మికి స్వర్ణ పుష్పార్చన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108 స్వర్ణ పుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం. 7.00 గం. ల నుండి 8.00 గం..ల వరకు నిర్వహించుట జరిగినది. ఈ పూజలో ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ యొక్క రుసుము రూ. 1116/-. ఈ పూజకు దంపతులను లేక ఇద్దరిని అనుమతించబడును.

పూజలకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తరోడ్, అకౌంట్ నెం. 060810011006691

ఐఎఫ్ఎస్‌సి కోడ్: యుబిఐఎన్ 0806081 లో చెల్లించవచ్చును.

ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసినవారు మీ యొక్క ట్రాన్సాక్షన్ వివరములు, పూజ జరిపించవలసిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు. ఈ క్రింద వాట్సాప్ నెంబర్లు: 8985515989 మరియు మెయిల్ ID endow-eokanaka@gov.in ద్వారా పంపవచ్చును. లేదా aptemples.ap.gov.in నందు బుక్ చేసుకొనగలరు. కార్యక్రమములలో ఆలయ కార్యనిర్వ హణాధికారి శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి, మరియు భక్తులు పాల్గొనుట జరిగినది.

## ఫార్మా వ్యర్థ జలాల వలన ఉప్పుటేరులో మత్స్య సంపద నాశనం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం సముద్రతీరం ఉప్పుటేరులో ఫార్మా పరిశ్రమ వ్యర్థ జలాలువలన మత్స్య సంపద నాశనం అవుతుందని ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మా పరిశ్రమలు వ్యర్థ జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్న సుమారు 15 కిలోమీటర్ల దూరం ఉన్న ఉప్పుటేరులో మత్స్యకారులు చేపల వేట చేసుకొని జీవనం సాగిస్తున్న మత్స్య సంపద అంతా నాశనం కావడంతో మంగళవారం స్థానిక కూటమి నాయకులైన ఎమ్మెల్యే సోదరులు పంచకర్ల ప్రసాద్, మాజీ జడ్పిటిసి పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, తిక్కవానిపాలెం సర్పంచ్ మసీన్, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న పరిశీలించి తక్షణమే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, మత్స్యశాఖ అధికారులు దీనిపై సమగ్ర విచారణ చేపట్టి మత్స్య సంపదకు కారకులైన ఫార్మా పరిశ్రమ యాజమాన్యులపై చర్యలు తీసుకొని జీవనాధారం కోల్పోయిన మత్స్యకారులకు న్యాయం చేయాలని స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబును కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మోరు, బండారు రాజు, బుగిడి రామ గోవిందు, డి ఎం ఎల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 21,000 మంది పిల్లలు అదృశ్యం



**గాజాస్ట్రిప్ :** గాజాస్ట్రిప్‌పై గత తొమ్మిది నెలలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధంలో 21,000 మంది చిన్నారులు అదృశ్యమైనట్లు గాజా పరిపాలన సోమవారం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. జాబితాల్లో లేదా శరణార్థి శిబిరాల్లో కనిపించని పిల్లలు సుమారు 21,000 మంది ఉండవచ్చని ఆ నివేదికలో పేర్కొంది. వీరిలో అత్యధిక శాతం మంది మృతి చెంది ఉంటారని అంచనావేసింది.

గాజా అంతటా కూలిపోయిన భవనాల కింద వేలాది మృతదేహాలు చిక్కుకుని ఉండవచ్చని, శిథిలాల్లో సమాధి కావచ్చని, పేలుడు పదర్థాలతో వారికి హాని జరిగివుండవచ్చని, ఇజ్రాయిల్ బలగాలు నిర్బంధించి ఉండవచ్చని తెలిపింది. అయితే దీనికి సంబంధించి స్పష్టమైన సమాచారం లేదని పేర్కొంది. గాజాలోని ప్రస్తుత పరిస్థితుల్లో వారి సమాచారం సేకరించడం సాధ్యం కాదని వెల్లడించింది. 17,000 మంది చిన్నారులు తల్లిదండ్రుల నుండి వేరయ్యారని, సుమారు 4,000 మంది చిన్నారులు శిథిలాల కింద చిక్కుకుని ఉండవచ్చని అన్నారు. శిథిలాల కింద ఎంత మంది సమాధి అయ్యారనే అంశంపై స్పష్టత లేదని పేర్కొంది.

అక్టోబర్ 7 నుండి ఇజ్రాయిల్ 14,000 మందికి పైగా చిన్నారులను హత్య చేసిందని ఐరాస చిన్నారుల నిధి (యునిసెఫ్) ఈ ఏడాది ప్రారంభంలో విడుదల చేసిన ఓ నివేదికలో పేర్కొంది. మిగిలిన వారు పౌష్టికాహార లోపం, కనీసం ఏడ్చేందుకు కూడా శక్తిలేని స్థితిలో ఉన్నారని తెలిపింది.

గాజాలో చిన్నారులు అదృశ్యమయ్యేందుకు దారితీసిన పరిస్థితులు, జవాబుదారీ కోసం స్వతంత్ర్య దర్యాప్తు చేపట్టాలని మధ్య ఆసియాకి చెందిన 'సేవ్ ది చిల్డ్రన్ ' ప్రాంతీయ డైరెక్టర్ జెరెమి స్టోనర్ పేర్కొన్నారు.

**ఖాన్ యూనిస్‌లో కాల్పులు** : ఎనిమిది మంది మృతి

ఖాన్ యూనిస్‌లోని బనీ సుహేలా పట్టణంలో ఆహారం కోసం ఎదురుచూస్తున్న ప్రజలపై ఇజ్రాయెల్ దళాలు కాల్పులు జరపడంతో ఏడుగురు మరణించారు. గాజా ఎమర్జెన్సీ అంబులెన్స్ సర్వీస్ డైరెక్టర్ హనీ అల్-జాఫర్వి కూడా మరణించారు. నిత్యావసర సరుకులతో ట్రక్కుల కోసం ఎదురు చూస్తున్న వారు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. గాజాలోకి వాస్తవంగా ఎలాంటి సహాయం అందడం లేదని ఇయు విదేశాంగ విధాన చీఫ్ జోసెప్ బొరెల్ అన్నారు. ఇప్పటివరకు ఇజ్రాయిల్ దాడుల్లో 37,626 మంది మరణించగా, 86,098 మంది గాయపడిన సంగతి తెలిసిందే.

## తాడి గ్రామంలో జీవీఎంసీ అధికారులు పర్యటన



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ. మండలం తాడి గ్రామంలో జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కమిషనర్ వి అయ్యప్ప నాయుడు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ పివి ముకుందరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మాదంశెట్టి నేల బాబు, మాజీ సర్పంచ్ బొడ్డపల్లి అప్పారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మంగళవారం పర్యటించి ఇటీవల నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాల ప్రకారంగా సురక్షితమైన మంచి నీటిని ప్రజలకి అందించడానికి అధికారులు పరిశీలించారు రక్షిత మంచినీటి ట్యాంక్ ని పరిశీలించి శాంపిల్స్ సేకరించారు. సురక్షితమైన మంచినీరు గ్రామ ప్రజలకు అందజేస్తామని జోనల్ కమిషనర్ తెలిపారు. బయటి నుండి సురక్షితమైన మంచినీరు తీసుకొచ్చి ఇస్తామని తెలిపారు, గ్రామాన్ని తరలించే లోపు సురక్షమైన నీరు, మెడికల్ క్యాంపులు, కాలుష్యం అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కోమటి సూరిబాబు,కే పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజభవనాల రక్షణ కోసం ఏకంగా ప్రత్యేక చట్టమా?: జగన్ పై దేవినేని ఉమ ఫైర్



కిమ్ ను తలదన్నే పెత్తందారీ వ్యవహార శైలి జగన్ రెడ్డిది, అంటూ టీడీపీ నేత దేవినేని ఉమ ఏపీ మాజీ ముఖ్యమంత్రిపై మండి పడ్డారు. తన రాజభవనాల రక్షణ కోసం ఏకంగా ప్రత్యేక చట్టమే చేశాడంటూ తీవ్రంగా విమర్శించారు. సొంత ప్యాలస్‌ల రక్షణకు వందల కోట్ల ప్రజాధనం ఖర్చు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఇంట్లో ఉన్నపుడు ఏకంగా 986 మందితో సెక్యూరిటీ పెట్టుకున్నాడని, బయటకు అడుగు పెడితే దానికి మూడు రెట్లు అధికంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నాడని ఆరోపించారు. దారిపొడవునా పరదాలు కప్పి, అడుగడుగుకో పోలీస్ ను నిలబెట్టి రాష్ట్రంలో పర్యటించే వాడని తీవ్ర విమర్శలు చేశారు

తన కుటుంబం, తన రాజభవనాల రక్షణకోసం ప్రత్యేక చట్టం చేయడంతో పాటు తన నివాస పరిసరాల్లో 48 చెక్ పోస్టులు, రిక్ట్రాటబుల్ గేట్లు, బూమ్ బారియర్లు, టైర్ కిల్లర్లు, బోలార్డ్స్ లాంటి విస్తు గొలుపే అనవసర చర్యలు తీసుకున్నారని విమర్శించారు. తన తాడేపల్లి ప్యాలెస్ కు కూతవేటు దూరంలో జరిగిన అత్యాచారం, అరాచకాలను మాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రజల భద్రత గాలికి వదిలేసి వారి సొమ్ముతో విలాసాలు అనుభవించే నువ్వు పెత్తందారివి కాక మరేమిటి? అంటూ ఉమ విమర్శించారు.

## రేషన్ షాపులదగ్గరే రేషన్ పంపిణీ .. మంత్రి సంధ్యారాణి



**అమరావతి:** గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సంధ్యా రాణి సమావేశం నిర్వహించారు. గుమ్మిడి సంధ్యా రాణి గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయా శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని 9 ఐటీడీఏల్లో అభివృద్ధి, సంక్షేమంపై సమాచారం తీసుకున్నానన్నారు. 554 ట్రైబల్ స్కూల్స్‌లో ANMలను నియమించి ఆరోగ్య పరిరక్షణ కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఫీడర్ అంబులెన్స్, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వ్యాన్స్ ఉపయోగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ నియామకాల్లో గిరిజన ప్రాంతాలకు భారీగా ఉపాధ్యాయులు రానున్నాట్లు ఈ సమావేశం అనంతరం తెలిపారు.

గిరిజనుల సౌలభ్యం కోసం రేషన్ షాపుల దగ్గరే రేషన్ పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. GCC ఉత్పత్తులు, అరకు కాఫీని ఇతర ప్రాంతాలకు విస్తరింపజేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గిరిజన విద్యార్థుల మరణాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగుతో పాటు, అక్రమ రవాణా నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బయట అందుబాటులో ఉండే టీ టైమ్ షాపుల మాదిరిగా అరకు కాఫీ షాపులు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన కార్పొరేషన్ ద్వారా ఈ కాఫీ షాపుల నిర్వహణ చేపట్టాలన్నారు.

## ఎమ్మెల్యే విజయచంద్ర స్వాగత ర్యాలీ కి అందరు తరలి రావాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే గా మొట్టమొదటి సరిగా ప్రమాణ స్వీకరణ చేసి పార్వతీపురం లో అడుగు పెడుతున్న సందర్భంగా ఆయనకు స్వాగతంపలికెందుకు పార్వతిపురం నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి నాయకులకు ,కార్యకర్తలకి అందరికీ తెలియజేయునది. ఈ ర్యాలీ కార్యక్రమం బుధవారం ఉదయం 8 గంటలకి లచ్చయ్యపేట వద్దకు అందరూ చేరుకుని ఎమ్మెల్యే విజయచంద్ర అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం తర్వాత పార్వతీపురం నియోజకవర్గం వస్తున్న శుభసందర్భంగా ఘన స్వాగతంతో, భారీ ర్యాలీగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర ని స్వాగతం పలుకుతూ తీసుకురావడం జరుగుతుంది కావున అందరూ రావలసిందిగా కోరడమైనది.

## ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాలంటూ అభ్యర్థనలు..



అమరావతి, జూన్ 25: ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు జులై 28న మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పరీక్షను వాయిదా వేయాలంటూ అభ్యర్థుల నుంచి డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. సిలబస్‌లో మార్పులు చేయడంతోపాటు ఎన్నికల ప్రక్రియ వల్ల పూర్తి స్థాయిలో పరీక్షకు సన్నద్ధం కాలేకపోయామంటూ అభ్యర్థులు ఆందోళన చేపడుతున్నారు. పరీక్షకు సన్నద్ధమవడానికి మరికొంత కాలంపాటు వాయిదావేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు ప్రజాప్రతినిధులు సైతం నిరుద్యోగుల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలంటూ ఏపీపీఎస్సీకి విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే అభ్యర్థుల విజ్ఞప్తులపై ఏపీపీఎస్సీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది వేచిచూడాల్సిందే.

కాగా మొత్తం 899 పోస్టుల భర్తీకి గత ఏడాది డిసెంబర్ 7న ఏపీపీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రిలిమినరీ పరీక్ష ఫిబ్రవరి 25వ తేదీన నిర్వహించగా.. ఏప్రిల్ 10న ఫలితాలు వెలువడ్డాయి. 1:100 నిష్పత్తిలో మెయిన్స్‌కు మొత్తం 92,250 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఇక మెయిన్ పరీక్షకు సంబంధించి జూన్ 5 నుంచి 18 వరకూ పరీక్ష కేంద్రం, పోస్టు, జోనల్, జిల్లా ప్రిఫరెన్సులు సమర్పించాలని కమిషన్ కోరగా.. అభ్యర్థులు ఆ మేరకు ఆప్షన్లు ఇచ్చుకున్నారు. తీరా పరీక్ష సమీపిస్తున్న సమయానికి అభ్యర్థులు మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలంటూ డిమాండ్ చేయడం చర్చణీయాంశంగా మారింది.

# సినిమా



## తెలుగు రాష్ట్రాల ఫస్ట్ డే రికార్డ్.. కల్కి బ్రేక్ చేస్తుందా?



పాన్ ఇండియా కల్చర్ వచ్చిన తర్వాత తెలుగు సినిమాల కలెక్షన్స్ విపరీతంగా పెరిగాయి. స్టార్ హీరోల నుంచి వచ్చే సినిమాల ఓపెనింగ్ డే కలెక్షన్స్ 100 కోట్లు దాటేస్తున్నాయి. ఒకప్పుడు వంద కోట్ల గ్రాస్ అందుకోవడానికి కనీసం మూడు, నాలుగు రోజుల సమయం పట్టేది. అయితే పెరిగిన టికెట్ ధరలతో పాటు అత్యధిక స్క్రీన్స్ లో రిలీజ్ చేయడం మూవీలకి మొదటి రోజు సాలిడ్ కలెక్షన్స్ వస్తున్నాయి. సినిమాకి పాజిటివ్ టాక్ వస్తే రెండు వారల పాటు స్థిరమైన కలెక్షన్స్ తో తెలుగు సినిమా ఈజీగా 500ం కోట్లు వసూళ్లు సాధించగలుగుతున్నాయి. ఈ ఏడాది హనుమాన్ మూవీ పాన్ ఇండియా లెవల్ లో సక్సెస్ అందుకొని 300ం కోట్లు కలెక్ట్ చేసింది. తెలుగు రాష్ట్రాలలో మొదటి రోజు 100 కోట్ల గ్రాస్ అందుకోవాలని స్టార్ హీరోలు అనుకుంటు న్నారు. అయితే ఇప్పటి వరకు ఎవరికి ఆ నెంబర్ టచ్ చేయడం సాధ్యం కాలేదు. కానీ కల్కి 2898ఏడీ మూవీతో ప్రభాస్ 100 కోట్ల గ్రాస్ మార్క్ ని అందుకునే ఛాన్స్ ఉందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు చూసుకుంటే తెలుగు రాష్ట్రాలలో మొదటి రోజు హైయెస్ట్ కలెక్షన్స్ వచ్చిన సినిమాల జాబితాలో ఆర్ఆర్ఆర్ మొదటి స్థానంలో ఉంది. ఈ మూవీ 74.11 కోట్ల గ్రాస్ ఫస్ట్ డే అందుకుంది. రెండో స్థానంలో 50.49 కోట్ల గ్రాస్ తో ప్రభాస్ సలార్ మూవీ నిలిచింది. మూడో స్థానంలో బాహుబలి 2 ఉంది. ఈ సినిమా మొదటి రోజు 43 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. నాలుగో స్థానంలో గుంటూరు కారం నిలవడం విశేషం. ఈ చిత్రం 38.88 కోట్లు మొదటి రోజు వసూళ్లు చేసింది. ఐదో స్థానంలో మెగాస్టార్ సైరా మూవీ ఉంది. ఈ సినిమా 38.75 కోట్లు కలెక్షన్స్ సాధించింది. జూన్ 27న రిలీజ్ కాబోయే కల్కి 2898ఏడీ మూవీ అడ్వాన్స్ బుకింగ్స్ రికార్డ్ స్థాయిలో జరుగుతున్నాయి. కచ్చితంగా 100 కోట్ల మార్కెట్ ని ఈ చిత్రం అందుకుంటుందని అంచనా వేస్తున్నారు. సినిమా మీద ఉన్న ఎక్స్ పెక్టేషన్స్, ప్రభాస్, కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్, దీపికా పదుకునే లాంటి స్టార్ క్యాస్టింగ్ కాంబినేషన్ కారణంగా మూవీపైన ఇంటరెస్ట్ క్రియేట్ అయ్యింది. అలాగే ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్ మూవీగా హాలీవుడ్ స్టాండర్డ్స్ లో వస్తోన్న సినిమా కావడంతో కల్కి2898ఏడీని మొదటి రోజే చూడాలనే క్యూరియాసిటీ చాలా మందిలో ఉంది. మరి ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయిలో కలెక్షన్లు అందుకుంటుందో చూడాలి.

## 'అఖిల్' హీరోయిన్ అమ్మ తర్వాత మళ్లీ...!



అక్కినేని అఖిల్ మొదటి సినిమా 'అఖిల్' తో హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ సాయేషా సైగల్. బాలీవుడ్ లెజెండ్ దిలీప్ కుమార్ ఫ్యామిలీకి చెందిన ఈ అమ్మడు హీరోయిన్ గా అక్కడ ఇక్కడ మంచి ఆధరణ దక్కించుకోవడం ఖాయం అని అంతా అనుకున్నారు. కానీ అలా జరగలేదు. అఖిల్ సినిమా డిజాస్టర్ అవ్వడంతో తెలుగు లో ఈ అమ్మడికి ఆఫర్లు రాలేదు. ఇతర భాషల్లో అయినా ప్రయత్నాలు చేసి హిట్ అవ్వాలి అనుకుని తమిళంలో సినిమాలు చేసింది. తెలుగు తో పోల్చితే తమిళంలో ఒక మోస్తరు హిట్స్ దక్కాయి. దాంతో అక్కడ వరుసగా సినిమాలు చేసింది. హీరోయిన్ గా బిజీగా ఉన్న సమయంలోనే హీరో ఆర్య తో ప్రేమలో పడటం, పెళ్లి చేసుకోవడం, బిడ్డకు జన్మనిచ్చి అమ్మ అవ్వడం కూడా బ్యాక్ టు బ్యాక్ జరిగి పోయాయి. అమ్మ అయిన సాయేషా సైగల్ సినిమాలకు బ్రేక్ తీసుకుంది. ఇక పై సాయేషా సినిమాలు చేయదేమో అనుకుంటున్న సమయంలో ఆసక్తికర వార్త ఒకటి తమిళ మీడియా సర్కిల్స్ లో వినిపిస్తోంది. ఇన్ని రోజులు అమ్మగా బిజీగా ఉన్న సాయేషా మళ్లీ కెమెరా ముందుకు వచ్చేందుకు రెడీ అవుతుంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ మధ్య కాలంలో రెండు మూడు కథలను కూడా సాయేషా విన్నట్లుగా తెలుస్తోంది. అన్ని అనుకున్నట్లుగా జరిగితే వచ్చే ఏడాదిలో వెండి తెరపై సాయేషా ని మళ్లీ చూడబోతున్నారు. ఒకప్పుడు పెళ్లి పిల్లల తర్వాత హీరోయిన్స్ ని పట్టించుకునే వారు కాదు. కానీ ఇప్పుడు వ్యక్తిగత విషయాలతో సంబంధం లేకుండా హీరోయిన్స్ కి ఆఫర్లు వస్తున్నాయి. పెళ్లిలు అయినా, పిల్లలు ఉన్నా కూడా హీరోయిన్స్ ఆఫర్లు సొంతం చేసుకుంటున్న విషయం తెల్సిందే. బాలీవుడ్ లో చాలా మంది హీరోయిన్స్ అమ్మలుగా అయిన తర్వాత మరింత బిజీ అయ్యారు. కనుక సాయేషా సైగల్ కూడా అమ్మగా మారిన తర్వాత సినిమాలు చేయాలని ప్రయత్నాలు చేస్తుంది. మరి ఈమె ప్రయత్నాలు ఎంతవరకు సఫలం అవుతాయి అనేది చూడాలి.

## గేమ్ ఛేంజర్.. రిలీజ్ దారికొచ్చినట్లే..



టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్, కోలీవుడ్ ప్రముఖ డైరెక్టర్ శంకర్ కాంబోలో పాన్ ఇండియా ఫిల్మ్ గేమ్ ఛేంజర్ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు గ్రాండ్ గా నిర్మిస్తున్న ఈ మూవీ షూటింగ్ చాలా ఏళ్ల క్రితమే మొదలైంది. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్ లో రూపొందుతున్న ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ, తెలుగమ్మాయి అంజలి ఫిమేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. అయితే కొన్ని రోజుల క్రితం రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా సినిమా నుండి జరగండి సాంగ్ ను రిలీజ్ చేసిన గేమ్ ఛేంజర్ మేకర్స్.. ఆ తర్వాత ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. ప్రేక్షకుల ముందుకు ఈ సినిమా ఎప్పుడొస్తుందనే విషయంపై అనేక వార్తలు వస్తున్నా.. మేకర్స్ మాత్రం అధికారికంగా స్పందించడం లేదు. దీంతో ఈ మూవీ విడుదలెప్పుడనేది మెగా అభిమానుల్లో పెద్ద ప్రశ్నగా మారిపోయింది. తాజాగా గేమ్ ఛేంజర్ రిలీజ్ పై క్లారిటీ వచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. కొన్ని రోజుల క్రితం దిల్ రాజు కుమార్తె.. అక్టోబర్ లో సినిమా రిలీజ్ అవుతుందని చెప్పారు. ఇప్పుడు దీపావళికి ఈ మూవీని రిలీజ్ చేయాలని టార్గెట్ గా పెట్టుకున్నామని దిల్ రాజు చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో మెగా ఫ్యాన్స్ అంతా దీపావళిని గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకునేందుకు సిద్ధమైపోతున్నారు. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే ఈ సినిమా సీజీ వర్క్స్ పూర్తయినట్లు సమాచారం. రెగ్యులర్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మాత్రమే బ్యాలెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ పై అఫీషియల్ అనౌన్స్మెంట్ ఇవ్వనున్నారని వినికిడి. ఏదేమైనా జులై రెండో వారంలో గేమ్ ఛేంజర్ విడుదలపై క్లారిటీ వచ్చేయనుందని చెబుతున్నారు. ఒకవేళ ఏదైనా కారణాల వల్ల దీపావళి మిస్ అయితే క్రిస్మస్ కు రిలీజ్ చేయనున్నారని అంటున్నారు. ఈ సినిమాలో సునీల్, నవీన్ చంద్ర, శ్రీకాంత్, హ్యారీ జోష్, ఎస్ జే సూర్య, సముద్రఖని, జయరామ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమన్ మ్యూజిక్ తో పాటు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. అయితే దీపావళికి భూల్ భులయ్యా 3, సింగం ఎగైన్ చిత్రాలు.. ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. టాలీవుడ్ లో ఇప్పటి వరకు ఏ మూవీ కూడా ఫిక్స్ కాలేదు. మరి గేమ్ ఛేంజర్ నార్త్ లో ఎలా అలరిస్తుందో చూడాలి.

## ఇండియన్ 2.. ఆ విషయంలో పెద్ద రిస్కే..



అవినీతి మీద పోరాటం అనే కాన్సెప్ట్ తో 28 ఏళ్ళ క్రితం శంకర్ తెరకెక్కించిన చిత్రం ఇండియన్. ఈ సినిమా అప్పట్లో సెన్సేషనల్ హిట్ గా నిలిచింది. రిలీజ్ అయిన అన్ని భాషలలో ప్రేక్షకులకి కనెక్ట్ అయ్యింది. అవినీతి చేసాడని సొంత కొడుకుని కూడా చంపేసే తండ్రిగా ఆ చిత్రంలో సేనాపతి పాత్ర ఉంటుంది. కమల్ హాసన్ ఇండియా మూవీలో తండ్రి కొడుకులుగా డ్యూయల్ రోల్ చేశాడు. మూవీ ఎండింగ్ లో సేనాపతి దేశం విడిచి వెళ్ళిపోతాడు. నా అవసరం పడితే తిరిగి వస్తా అని క్లైమాక్స్ లో చెబుతాడు. ఇన్నేళ్ల తర్వాత శంకర్ మరల సేనాపతిని ఇండియాకి తిరిగి తీసుకొస్తూ ఇండియన్ 2 మూవీ తెరకెక్కించాడు. ఈ సినిమా జులై 12న వరల్డ్ వైడ్ గా పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ అవుతోంది. మూవీలో సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రలలో నటించారు. అనిరుద్ రవిచందర్ ఇండియన్ 2 మూవీకి సంగీతం అందిస్తున్నాడు. ఇండియన్ కి సీక్వెల్ గా వస్తోన్న మూవీ కావడంతో సినిమాపై ఎక్స్ పెక్టేషన్స్ హై రేంజ్ లో ఉన్నాయి. ఈ సినిమా ట్రైలర్ మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ట్రైలర్ తో సినిమా కంటెంట్ ఏంటనేది రివీల్ అయ్యే ఛాన్స్ ఉందని ఆడియన్స్ భావిస్తున్నారు. ఇదిలా ఉంటే మూవీ రన్ టైం ని శంకర్ లాక్ చేశాడంట. 2 గంటల 55 నిమిషాల నిడివితో ఇండియన్ 2 మూవీ ఉండబోతోందంట. దాదాపు మూడు గంటలు అంటే రిస్క్ తీసుకుంటున్నారు అనే చెప్పాలి. ఇండియన్ సినిమాను అప్పట్లో 185 నిమిషాలు. అంటే మూడు గంటలు పైనే. ఇక ఈ రోజుల్లో ఆ స్థాయిలో నిడివి అంటే ఆడియెన్స్ ను మెప్పించడం మాములు విషయం కాదు. మరి శంకర్ ఆలోచనా విధానం ఎలా ఉందో తెలియాలి అంటే సినిమా విడుదల వరకు ఆగాల్సిందే. ఇక ఈ సినిమా ప్లాట్ గురించి సోషల్ మీడియాలో ఇంటరెస్టింగ్ చర్చ నడుస్తోంది. సిద్ధార్థ్ అవినీతిపై పోరాడే వ్యక్తిగా ఈ చిత్రంలో కనిపిస్తాడంట. అయితే ఒకానొక సమయంలో సిద్ధార్థ్ కోసం హాంగ్ కాంగ్ నుంచి సేనాపతి ఇండియా వస్తాడంట. ఇండియాలో పెరిగిపోయిన అవినీతి, లంచ గొండితనం చూసి తనదైన శైలిలో రియాక్ట్ అయ్యి ఫైట్ చేస్తాడంట. వృద్ధుడైన సేనాపతి పోరాటాన్ని శంకర్ ఆసక్తికరంగా చిత్రీకరించారంట. సిద్ధార్థ్ కి జోడీగా ఈ చిత్రంలో రకుల్ ప్రీత్ సింగ్ కనిపిస్తోంది. వీరిద్దరి మీద చిత్రీకరించిన సాంగ్ కి ఇప్పటికే ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. ఇండియన్ 2లో కాజల్ అగర్వాల్ క్యారెక్టర్ ఏంటనేది ప్రస్తుతానికి సస్పెన్స్ గా ఉంది. ఈ చిత్రం కోసం ఆమె యుద్ధ విద్యలు నేర్చుకుందంట. మరి ఆమె కూడా మూవీలో ఫైటింగ్స్ ఏమైనా చేస్తుందా అనేది తెలియాల్సి ఉంది.

## నాని అండ్ కో ఆ సినిమాకి ముహూర్తం!



నేచురల్ స్టార్ నాని ఫుల్ స్వింగ్ లో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. దసరా, హాయ్ నాన్నతో వరుసగా రెండు బ్లాక్ బస్టర్లు ఖాతాలో వేసుకున్నాడు. సరిపోదా శనివారంతో హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేయాలని చూస్తున్నాడు. ఈ చిత్రం ఆగస్టులో రిలీజ్ కానుంది. సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి. అంటే సుందరం ఆశించిన ఫలితం ఇవ్వనప్పటికీ నాని ఎంతో నమ్మకంతో వివేక్ ఆత్రేయకి మరోసారి అవకాశం ఇచ్చి చేస్తోన్న సినిమా ఇది. నాని నమ్మకాన్ని ఆత్రయే నిలబెడతాడని అభిమానులు నమ్ముతున్నారు. మరి ఏం చేస్తాడు? అన్నది రిలీజ్ తర్వాత తెలుస్తుంది. అలాగే నాని, శ్రీకాంత్ ఓదెల ప్రాజెక్ట్ ని పట్టాలెక్కించే పనిలో ఉన్నారు. దసరా తర్వాత మరోసారి చేతులు కలడంతో కాంబో అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వేణుతో ఎల్లమ్మ సినిమాని రద్దు చేసి మరీ శ్రీకాంత్ కి అవకాశం ఇచ్చాడు. శనివారం రిలీజ్ అనంతరం ఈ సినిమానే మొదలవుతుంది. అయితే ఈ చిత్రంతో పాటు హిట్-3 చిత్రాన్ని కూడా పట్టాలెక్కించాలని నాని ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే బాగా ఆలస్యమైన నేపథ్యంలో ఇక ఆలస్యం చేస్తే బజ్ తగ్గుందనే అంచనాతో ఈ చిత్రాన్ని ప్రారంభించాలని చూస్తున్నాడుట. ఇప్పటికే శేలేష్ కొలను కథని వినిపించడం లాక్ చేయడం జరిగింది. కానీ కొంచెం గ్యాప్ తీసుకుని చేయాలి? అన్న ఆలోచనతో మొదలు పెట్టలేదు. కానీ ఈ మధ్యనే నాని-శేలేష్ భేటి అయి ఎక్కువగా ఆలస్యం చేయొద్దని, వీలైనంత త్వరగా మొదలు పెట్టడమే మంచిదని చర్చించుకున్నారుట. దీంతో శేలేష్ కూడా తాను సిద్ధంగానే ఉన్నానని సంకేతాలు ఇచ్చాడుట. ఈ చిత్రాన్ని నాని సొంత నిర్మాణ సంస్థ వాల్ పోస్టర్ నిర్మిస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. హిట్-2 క్లైమాక్స్ లో నాని హీరో అని ముందుగానే రివీల్ చేసిన సంగతి తెలిసిందే. ఆ చిత్రాన్ని కూడా నాని సంస్థనే నిర్మించిన సంగతి తెలిసిందే.

# జులై 1న మెగా డీఎస్సీతోపాటు టెట్ నోటిఫికేషన్



అమరావతి, జూన్ 25: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు అధ్యక్షతన కొలువైన మంత్రిమండలి మెగా డీఎస్సీ పాటు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) కూడా నిర్వహించేందుకు అమోదం తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 27వ తేదీ నుంచి మార్చి 6వ తేదీ వరకు నిర్వహించిన టెట్‌లో అర్హత సాధించని వారితో పాటు, ఈ ఏడాది కొత్తగా బీఈడీ, డీఈడీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు కూడా మెగా డీఎస్సీ రాసేందుకు అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో మరోమారు టెట్ పరీక్ష నిర్వహించాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది. మెగా డీఎస్సీ 2024 నోటిఫికేషన్ జులై 1వ తేదీన విడుదలకానుంది. కొంచెం అటు ఇటుగా టెట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేయనున్నారు. కొంచెం తేదీల మార్పుతో ఒకేసారి దరఖాస్తులు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. డీఎస్సీ కంటే ముందే మొదట టెట్ పరీక్ష నిర్వహించి.. ఆ తర్వాత డీఎస్సీకి సన్నద్ధమయ్యేందుకు 30 రోజులు సమయం ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. టెట్ ఫలితాలు వెలువడిన తర్వాత డీఎస్సీ పరీక్ష ఉంటుంది.

అన్నీ అనుకున్నట్లు కుదిరితే జులై 1వ తేదీనే మెగా డీఎస్సీతోపాటు టెట్‌కు కూడా ప్రకటనలు ఇచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల డీఎస్సీ ప్రకటనను రద్దు చేసి, కొత్తగా 16,347 పోస్టులకు మెగా డీఎస్సీ ప్రకటన ఇస్తారు. గత డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్న వారు రుసుములు చెల్లించాల్సిన అవసరం ఉండదు. కానీ, కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కాగా 2024 అసెంబ్లీ ఎన్నికల ముందు 6,100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రకటన వెలువడగా.. దీనికి రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4,72,487 మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఎన్నికల కోడ్ కారణంగా పరీక్ష నిర్వహించకుండానే వాయిదా పడింది. ఆ తర్వాత అధికారం చేపట్టిన చంద్రబాబు ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను రద్దు చేసి పోస్టుల సంఖ్య పెంచి.. మెగా డీఎస్సీకి నోటిఫికేసన్ వెలువరించనున్నట్లు ప్రకటించింది.

మంత్రి వర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇకపై ప్రతి ఏడాదీ డీఎస్సీ నిర్వహించే అంశంపై కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఏ విద్యా సంవత్సరానికి ఆ సంవత్సరం వచ్చే ఖాళీలను ఎప్పటికప్పుడు అవసరం మేరకు డీఎస్సీ నిర్వహించాలనే యోచన కూడా చేస్తుంది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిచాలంటే రాష్ట్రంలో ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తుండాలని నిపుణులు సైతం అభిప్రాయ పడుతున్నారు.

# ఏయూకి వ్యవస్థీకృత మార్పు అవసరం




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రస్తుతం వ్యవస్థీకృత మార్పులు అవసరం అని శ్యాంప్రసాద్, ప్రెసిడెంటు, హ్యూమన్ రైట్స్ ఫోరమ్ , అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ విగ్రహం ఎదురుగా రిజిస్టర్ వద్ద జరుగుతున్న 11వ రోజుకు చేరిన నిరసన దీక్షను సందర్శించి పై విధముగా చెప్పారు. అదేవిధంగా ప్రొఫెసర్ సూరప్పడు ఆంధ్ర యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీలో మార్పులను టీచింగ్ మరియు నాన్ టీచింగ్ లో కూడా చేయాలని ముఖ్యంగా హానరరీ ప్రొఫెసర్ అదే రకంగా నాన్ టీచింగ్ లో ఉన్న రిటైర్డ్ సభ్యులను కూడా వీధుల నుంచి తప్పించాలని ఈ సందర్భంగా కోరినారు. గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి అని మరియు కన్సాలిడేటెడ్ పే ఇవ్వాలి అని ఆంధ్ర యూనివర్సిటీ ట్రస్ట్ ఫ్యాకల్టీ అధ్యక్షుడు డాక్టర్ సురేష్ మీనన్ కోరారు. మానవ వనరుల శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినటువంటి నారా లోకేష్ గారికి అభినందనలు ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సభ్యులు తెలియజేశారు ఏయూలో వీసీ రిజిస్ట్రర్లపై న్యాయ విచారణ జరిపించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సురేష్ మీనన్ డాక్టర్ పొన్నాడ శ్రీనివాసరావు డాక్టర్ భాను మరియు డాక్టర్ మంజులత సన్ మూర్తి డాక్టర్ నాయుడు సురేష్ జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్షా.. మమ్మల్ని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించండి: వైఎస్ జగన్



అమరావతి: అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. 175 స్థానాల్లో పోటీ చేసిన ఆ పార్టీ కేవలం 11 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. తగినంత సంఖ్యాబలం లేకపోవడంతో కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఈ నేపథ్యంలో వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. " ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం సందర్భంగా.. మంత్రుల తర్వాత నాతో ప్రమాణం చేయించడం సంప్రదాయాలకు విరుద్ధం. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపు ఇవ్వకూడదని ముందుగానే నిర్ణయించినట్టున్నారు. విపక్షంలో ఎవరికి ఎక్కువ సీట్లు ఉంటే వారికే ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలని చట్టంలో ఉంది.

ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే 10శాతం సీట్లు ఉండాలని చట్టంలో ఎక్కడా లేదు. పార్లమెంటులో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ నిబంధన పాటించలేదు. అధికార కూటమి, స్పీకర్ ఇప్పటికే నాపట్ల శత్రుత్వం ప్రదర్శిస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో అసెంబ్లీలో గొంతు విప్పే పరిస్థితులు కనిపించడంలేదు. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షపార్టీగా గుర్తింపుతోనే ప్రజాసమస్యలను బలంగా వినిపించే అవకాశం ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎక్కడా ఈ నిబంధన పాటించలేదనే అంశాన్ని గుర్తు చేస్తున్నాను. 1984లో లోక్‌సభలో 543 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో తెదేపా 30 ఎంపీ సీట్లు గెలుచుకుంది. సభలో 10శాతం సీట్లు లేకపోయినప్పటికీ అప్పుడు తెదేపాకు చెందిన పర్వతనేని ఉపేంద్రను ప్రధాన ప్రతిపక్ష నేతగా గుర్తించారు.

1994 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 294 సీట్లకుగాను కాంగ్రెస్ 26 సీట్లు మాత్రమే సాధించింది. 10 శాతం సీట్లు కాంగ్రెస్‌కు లేకపోయినా పి.జనార్దన్‌రెడ్డిని ప్రధాన ప్రతిపక్ష నేతగా గుర్తించారు. 2015లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు గాను భాజపా కేవలం 3 సీట్లు సాధించినప్పటికీ ఆ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇచ్చారు. ప్రజల తరఫున అసెంబ్లీలో గొంతు విప్పడానికి తగిన సమయం లభించాలనే ఉద్దేశంతో ఈ లేఖ రాస్తున్నా. ప్రతిపక్ష పార్టీగా గుర్తింపుతో సభా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చట్టబద్ధమైన భాగస్వామ్యం లభిస్తుంది. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని లేఖను పరిశీలించాలని కోరుతున్నా" అని జగన్ పేర్కొన్నారు.

# దేశంలోనే రోల్ మోడల్ గా ఎపి వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దుతాం



గుంటూరు : దేశంలోనే రోల్ మోడల్ గా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం మంగళగిరి లోని కార్యాలయంలో వ్యవసాయ శాఖ, కో-ఆపరేటివ్ శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు చెప్పిన విధానాన్ని చూస్తుంటే వ్యవస్థలన్నిటిని గత ప్రభుత్వం చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న సమయంలో వ్యవస్థలను గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మాట్లాడి రెండు రోజుల్లో బ్యాంకర్లతో సమావేశం జరిపి లోన్లు కూడా ఇచ్చే విధానంపై ఆలోచిస్తున్నామని అన్నారు. దేశానికి వెన్నెముక రైతే అని చెప్పే మాటల కన్నా చేతల్లో చేసి చూపించాలని అందుకు చంద్రబాబునాయుడు నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని దేశంలోని అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్ ఉండే విధంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అదేవిధంగా 26 జిల్లాల్లో పర్మిషన్ లేకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ హన్ రెడ్డి పార్టీ ఆఫీసులు ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణం చేశారని తెలిపారు. వీటిపై విచారణ చేస్తున్నామని అన్నారు. కేంద్ర కార్యాలయాన్ని చట్ట ప్రకారమే కూల్చి వేయడం జరిగిందని అన్నారు. టిడిపి పాలనలో కక్ష సాధింపు చర్యలు ఉండబోవని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 164 అసెంబ్లీ స్థానాలను రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమికి ఇవ్వడం జరిగింది అన్నారు. ప్రజా తీర్పును శిరసా వహించి ప్రజల కోసం ప్రజా పాలన చేస్తామని అచ్చెన్నాయుడు అన్నారు.

# జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



విజయనగరం: జిల్లా కలెక్టర్ గా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్ చేరుకున్న ఆయనకు జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్లో ప్రవేశించి, బాధ్యతలు చేపట్టారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని, అన్ని రంగాల్లో అభివృద్ధి పథాన నడిపిస్తానని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళతామని అన్నారు. గతంలో తాను జిల్లాలో వివిధ హోదాల్లో పని చేసానని, జిల్లా పరిస్థితులపై కొంతవరకు అవగాహన ఉందని కలెక్టర్ తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అంబేద్కర్ కు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డీఆర్వో ఎస్.డి.అనిత, వివిధ శాఖల అధికారులు, అసోసియేషన్ల ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

**నేడు సీజనల్ వ్యాధులపై కలెక్టర్ సమీక్ష**

సీజనల్ వ్యాధుల వ్యాప్తి పై, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ సమీక్షా సమావేశం జరుగుతుంది. వైద్యారోగ్య శాఖ, పంచాయితీ, త్రాగునీటి సరఫరా తదితర శాఖల అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

# జ్వరాలు అదుపులో ఉండేలా చర్యలు




పార్వతీపురం,కురుపాం/గుమ్మలక్ష్మీ పురం, (విశాఖ సమాచారమ్): సీజనల్ జ్వరాలను అదుపులో ఉండేలా చర్యలు చేపట్టాలని పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ కె. విజయ పార్వతి అన్నారు.ఈమేరకు కురుపాం, గుమ్మలక్ష్మీ పురం సామాజిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు తో కలసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరిండెంట్ లతో మాట్లాడి ప్రతిరోజూ జ్వర లక్షణాలతో ఎంతమంది వస్తున్నారు,ఏ విధమైన జ్వారాలుగా గుర్తించడం జరిగింది,వారికి అందజేస్తున్న చికిత్స,ఏ ప్రాంతాల నుండి ఎక్కువగా వస్తున్నారు మొదలగు వివరాలపై ఆరాతీశారు. ల్యాబ్ లను తనిఖీ చేసి జ్వర నిర్ధారణ పరీక్షలు చేస్తున్న తీరును అడిగి, అక్కడ ఉన్న రక్త పూతల స్లైడ్ లను పరిశీలించారు. మలేరియా జ్వర నిర్ధారణ విషయంలో జాప్యం లేకుండా సకాలంలో పరీక్షలు జరపాలని ఆదేశించారు.

ప్రసూతి గది, రక్తనిధి కేంద్రం, వార్డులను తనిఖీ చేసి ప్రతినెలా జరుగు తున్న ప్రసవాల వివరాలను తెలుసుకున్నారు. జ్వరాలు, డయేరియా తదితర సీజనల్ వ్యాధు లతో వచ్చే రోగులపై ప్రతేక దృష్టి సారించాలన్నారు. మొండెంఖల్లు పిహెచ్సి ని తనిఖీ చేసి ల్యాబ్,ప్రసూతి గది తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంఓ డాక్టర్ టి. జగన్మోహనరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్స్ డా శోభారాణి, డా త్రివేణి, వైద్యాధికారి డా హర్ష ,ఏఎమ్ఓ సూర్యనారాయణ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చేతుల శుభ్రతపై అవగాహన



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో చేతుల శుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. అంగన్వాడీ కేంద్రంలో, పాఠశాలలలో చేతులు శుభ్రతపై చిన్నారులకు శిక్షణ ఇచ్చారు. తల్లిదండ్రులకు తగు సూచనలు ఇచ్చారు. శుభ్రత, వ్యక్తిగత పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. స్టాప్ డయేరియా కాంపెయిన్ లో భాగంగా తాగు నీటి పరీక్షలుతో సహా చేతుల శుభ్రతపై అంగన్వాడీ, పాఠశాల విద్యార్థుల్లో అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. సోమవారం నుండి మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు డయేరియా నివారణ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు అన్ని మండలాల్లో పారిశుధ్య డ్రైవ్ లు నిర్వహించి అతిసార ప్రభలుటకు అవకాశం ఉన్న స్థలాలను గుర్తించి అచ్చట ఉన్న చెత్తను శుభ్రం చేయాలని, మురుగు నీరు నిలువ లేకుండా చర్యలు చేపట్టారు. పూడికలు తొలగించడం, ముఖ్యంగా మార్కెట్ లు , ఆహార పదార్థాలు విక్రయించే స్థలాలు, మురికివాడలు, తాత్కాలిక నివాసాలు వద్ద దృష్టి సారించారు. ప్రజా మరుగుదొడ్లను నిరంతరము శుభ్రపరచుటకు దృష్టి సారించారు. అన్ని తాగునీటి పథకాలపై దృష్టి సారించి, సమయానుసారంగా క్లోరినేషన్ చేయడం, తాగు నీటి పరీక్షలు నిర్వహించారు. జిల్లాలో మే చివరి వారం నుండి నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమంలో దాదాపు అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. బావులు, బోరు బావులు, కొళాయి లను తక్షణం తనిఖీ చేసి క్లోరినేషన్ చేశారు. తాగు నీరు మురికి నీరు కలుషితం కావడం వలన అతిసార ప్రభలుటకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని, వాటిని పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు , ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇంజనీరింగ్ సహాయకులు నీటి వసతులు నుండి కుళాయి వరకు పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని ఆయన ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలలో తాగు నీరు, మరుగు దొడ్లను తనిఖీ చేశారు.

# రామనారాయణంలో వైకుంఠ నారాయణునికి పంచామృతాభిషేకాలు



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం ప్రాంగణంలో వైకుంఠ నారాయణునికి పంచామృతాభిషేకాలు గావించారు.

మంగళవారం ఉదయం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీహర్ష వేదమంత్రాల నడుమ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ నారాయణనికి అర్చన పంచామృతభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవంలో ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ ,నీరజ వెల్లి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.